## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం..

# వ్యాన్‌కు నిప్పుపెట్టిన ఓనర్

• సిరిసిల్ల జిల్లా టెక్స్‌టైల్ పార్కులో ఘటన



**సిరిసిల్ల, మార్చి 9 (నినాదం న్యూస్):** ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఆశపడి ఓ వ్యక్తి తన వ్యాన్‌ను తగులబెట్టాడు. ప్రమాదవశాత్తూ జరిగిందని అందర్నీ నమ్మించి.. బీమా డబ్బులు కొట్టేయాలని అనుకున్నాడు. కానీ అనుమానం వచ్చి పోలీసులు దర్యాప్తు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కు గేటు సమీపంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను తంగళ్లపల్లి ఎస్సై రామ్మోహన్ వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కు గేటు సమీపంలో ఈ నెల 8వ తేదీన రాత్రి ఐచర్ వ్యాన్ కాలిపోయింది. వ్యాన్‌లో మంటలు చెలరేగడంతో వ్యాన్ పూర్తిగా దగ్ధమైంది. దీనిపై టెక్స్‌టైల్ పార్క్ గ్రామ కారోబార్ గౌడ రాజమహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వ్యాన్ ఓనర్ నిమ్మల మహేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిమ్మల మహేశ్ 9 నెలల క్రితం ఫైనాన్స్‌లో ఓ వ్యాన్‌ను కొనుగోలు చేశాడు. కానీ కొన్నప్పటి నుంచి వ్యాన్ తరచూ రిపేర్లకు వస్తుంది. అలాగే సరైన కిరాయిలు లేకపోవడంతో ఈఎంఐ డబ్బులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో ఆర్థిక కష్టాల నుంచి బయటపడేందుకు వ్యాన్‌ను ప్రమాదవశాత్తూ కాలిపోయిందని నమ్మిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని ఆశపడ్డాడు. అందుకే పథకం ప్రకారం.. నిన్న రాత్రి ఓ క్యాన్‌లో పెట్రోల్ తీసుకొచ్చి, తన వ్యాన్ క్యాబిన్‌లో పోసి నిప్పంటించాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారని ఎస్సై రామ్మోహన్ వివరించారు.

## ప్రజా గ్రంథాలయంలో..

# రక్తదాన శిబిరం



**భీమదేవరపల్లి, మార్చి 9 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తధన శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్ఎస్-ఎస్ పర్యవేక్షణలో యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భీమదేవరపల్లి మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు, ఇలాంటి సోషల్ యాక్టివిటీస్ చేయడంలో భీమదేవరపల్లి మండల ప్రజలు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్,రెడ్ క్రాస్ సొసైటీ స్టాప్ డాక్టర్ కిషన్ రావు, శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ సౌమ్య , కొత్తకొండ దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఘన బోయిన శ్రీకాంత్,బొల్లంపల్లి రమేష్, అనిల్, తాళ్ల అరవింద్, వల్లపు మహేందర్, ప్రశాంత్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి కోడెల స్తంభం వద్ద..

# ఏరులై పారుతున్న మురుగునీరు..

• ఇబ్బందులు పడుతున్న భక్తులు



**చేర్యాల, మార్చి 9 (నినాదం న్యూస్):** కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలోని కోడెల స్తంభం వద్ద మురుగు నీరు ఏరులైపారుతున్న వాటిని నియంత్రించేందుకు ఆలయ వర్గాలు, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుంచి రెండున్నర నెలలుగా ఇదే తంతు కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులకు చీమకుట్టినట్టు లేదు. నాలుగు వారాల క్రితం మరమ్మతులు చేసేందుకు జేసీబీతో గుంతలు తీసి పైపులు వేసి పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలిపెట్టారు. ఆలయ అధికారులు చేసుకుంటారు తమకు ఎందుకులే అనుకుంటూ పంచాయతీశాఖ, పంచాయతీశాఖ చేస్తుందని ఆలయవర్గాలు అనుకుంటున్నారో ఏమో కాని భక్తులు బోనాలు తీసుకుపోతూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

స్వామి వారి దర్శనం కోసం ఎంతో పవిత్రంగా వారి ఇంటి నుంచి బయలుదేరి వచ్చి కోడెల స్తంభం ప్రదేశంలో తమ వాహనాలు పార్క్ చేసుకుని సామాగ్రి కొనుగోలు, షాపింగ్, దర్శనాలు తదితర వాటికి వెళ్లే భక్తులు సదరు నీటిని గమనించకుండా వెళ్లిపోతున్నారు. మురుగు నీరు పారుతున్న దానిని అరికట్టేందుకు అధికారులు, సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఏరులై పారుతున్న డ్రైనేజీ సైతం ఎంపీడీవో కార్యాలయం ముందే ఉన్న అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది సైతం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో సైతం పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు హామీలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. 8వ ఆదివారం సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో స్వామి వారి క్షేత్రంలోని ఆలయ గదులతో పాటు ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన గదుల నుంచి భారీగా మురుగు నీరు బయటకు రావడంతో కోడెల స్తంభం వీది మొత్తం మురుగునీరు కమ్ముకుంది. గమనించకుండా వచ్చిన భక్తులు సైతం తమ వాహనాలు అక్కడే పార్క్ చేసుకుని తమ సామాగ్రి తీసుకుని అక్కడ నుంచి నడుచుకుంటూ వెళ్లిపోయారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి మురుగు నీరు పారుతున్న పైపులను మరమ్మత్తులు చేసి నీటిని బయటకు వెళ్లిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఆలయ ఈవో కే.రామాజంనేయులను ఫోన్‌లో 'నమస్తే తెలంగాణ' వివరణ కోరగా మురుగు నీరు ప్రవహిస్తున్న విషయాన్ని పంచాయతీశాఖ అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులకు తెలియజేశాం. వాటిని మరమ్మత్తు చేసేందుకు పైపులు తదితర సామాగ్రి కావాలంటే ఆలయ నిధుల నుంచి వాటిని కేటాయించామని తెలిపారు. అయిన్నప్పటికీ మరమ్మతులు చేయలేదని దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు.

## మధుమేహం మహమ్మారిని ఎదుర్కోవడానికి..

# ప్రభుత్వ, ప్రైవేట్ సమన్వయం కీలకం

• కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్



**న్యూఢిల్లీ, మార్చి 9 (నినాదం న్యూస్):** : దేశంలో పెరుగుతున్న మధుమేహాన్ని నియంత్రించడానికి గర్భధారణలోనే నివారించడం చాలా ముఖ్యమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి(స్వతంత్ర హోదా), భూ విజ్ఞాన, పీఎంఓ సహాయ మంత్రి, అణుశక్తి విభాగం, అంతరిక్షం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భారత్‌లో వేగంగా వ్యాపిస్తున్న మధుమేహ మహమ్మారిని అరికట్టడానికి ముందస్తు పరీక్షలు తక్షణ అవసరమన్నారు. డయాబెటిస్ ఇన్ ప్రెగ్నెన్సీ స్టడీ గ్రూప్ ఇండియా(డీఐపీఎస్ఐ) 19వ వార్షిక సదస్సులో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడారు. గర్భధారణలో మధుమేహం కేవలం వైద్య సమస్య మాత్రమే కాదని, మాతాశిశు ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇదొక జాతీయ బాధ్యతగా పరిగణించాలన్నారు. గర్భధారణలో జెస్టేషనల్ మధుమేహం తల్లిని మాత్రమే కాదు, పూర్తిగా ఒక తరం భవిష్యత్తును ప్రభావితం చేస్తుందన్నారు. మధుమేహాన్ని ఎదుర్కోవడం సమష్టి జాతీయ ప్రయత్నంగా ఉండాలని పిలుపునిచ్చారు. మధుమేహం నివారణ చర్యలను ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలలో ఏకీకృతం చేయాలని విధానకర్తలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులను మంత్రి కోరారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్వయంగా మధుమేహ వైద్య నిపుణులు కావడంతో యువ భారతీయులలో డయాబెటిస్ వల్ల వచ్చే సమస్యలను వివరించారు. దీనిని నియంత్రించకపోతే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి శతాబ్ది పూర్తయ్యే 2047 నాటికి దేశ శ్రామిక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. భారత్ యువ దేశమని తాము మాట్లాడుతున్నామని, కానీ మధుమేహం, దానికి సంబంధించిన సమస్యలతో యువత శక్తి వృథా అయితే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని అన్నారు. గర్భధారణలో మధుమేహం దేశంలో దాదాపు 15-20% మంది గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తోందని, ఇది ప్రపంచ సగటుల కంటే బాగా ఎక్కువ అని, దీని నివారణ కోసం ప్రజారోగ్య ప్రాధాన్యతల్లో కీలకంగా ఉంటుందన్నారు.

**యువతలో పెరుగుతున్న టైప్ -2 డయాబెటిస్‌ను నివారించాలి**

జీవనశైలిలో మార్పులు, పెరుగుతోన్న ఊబకాయం కారణంగా యువతలో టైప్ 2 మధుమేహం ప్రమాదకర స్థాయిలలో పెరుగుతోందని డాక్టర్ జితేంద్ర సింగ్ అభిప్రాయపడ్డారు. తక్షణ చర్యలు లేకుంటే హృదయ సంబంధ వ్యాధులు, మూత్రపిండాల వైఫల్యం, నాడీ సంబంధిత రుగ్మతలతో సహా మధుమేహ సంబంధిత సమస్యల విస్ఫోటనాన్ని దేశం చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. పనిచేసే వయస్సులో ఉన్న మన శ్రామిక జనాభాలో ఎక్కువ భాగం మధుమేహంతో పోరాడుతుంటే జాతీయ స్థాయిలో ఉత్పాదకత ప్రభావితం అవుతుందన్నారు. దీని నివారణకు అవగాహనను పెంచే కార్యక్రమాలు, జీవనశైలి మార్చే పనులు, ముందస్తు నిర్ధారణ పరీక్షల వంటి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. 1980వ దశకంలో మధుమేహం కోసం 'స్పాట్ టెస్ట్'ను ప్రవేశపెట్టడంలో డీఐపీఎస్ఐ వ్యవస్థాపకులు డాక్టర్ వి.శేషయ్య చేసిన మార్గదర్శక కృషిని మంత్రి ప్రశంసించారు. ఈ పద్ధతిపై మొదట్లో సందేహాలు నెలకొన్నప్పటికీ ఇప్పుడు విస్తృతంగా ఆమోదం పొందిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ఓపీడీల్లో సరళీకృత నిర్ధారణ పరీక్షల ప్రక్రియను అమలు చేయాలని, దీనిలో వాలంటీర్లు ప్రాథమిక బీఎంఐ, గ్లూకోజ్ స్థాయిలను ముందుగానే మధుమేహాన్ని గుర్తించాలని సూచించారు.

# ఘనంగా ఎల్లమ్మ బోనాలు



**మల్లాపూర్, మార్చి 09 (నినాదం న్యూస్):** కొత్త దాం రాజ్ పల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత ఎల్లమ్మకు బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటికో భోనంతో నెత్తిపై ఎత్తుకుని గ్రామంలో నుంచి అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. బోనాలతో ప్రదక్షిణాలు చేసి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పిల్లాపాపలు, పంటలు చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయం వద్ద సోమవారం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళాశక్తి వేడుకల్లో..

# రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు

• మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, మార్చి 9 (నినాదం న్యూస్):** మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క పరేడ్ గ్రౌండ్ సాక్షిగా పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడారు. అబద్ధానికి అంగీ లాగు తొడుగుతే ఎట్లుంటది అంటే అచ్చం రేవంత్ రెడ్డి లెక్క ఉంటుందన్నారు. బాధ్యయుతమైన పదవిలో ఉండి జవాబుదారీతనంతో నిజాలు మాట్లాడాలని, ప్రతిపక్షంలో ఉండి బీఆర్ఎస్ పై అడ్డగోలుగా మాట్లాడారని ఇప్పుడు అధికారంలో ఉండి కూడా అవే అబద్ధాలు మాట్లాడుతున్నాడన్నారు. రూ. 21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లు మోసం చేశారన్నారు. గత అసెంబ్లీలో వేసిన ప్రశ్నకు సీతక్క ఇచ్చిన సమాధానం ప్రకారం.. 5లక్షల వరకు మాత్రమే ఎస్ హెచ్ జీ, స్త్రీనిధి రుణం తీసుకుంటే వడ్డీ లేని రుణం అని, 2015లో అని కేసీఆర్ ప్రభుత్వం జీవో ఇచ్చిన విషయాన్ని మాజీ మంత్రి గుర్తు చేశారు. ఇదే విషయాన్ని అసెంబ్లీలో చెప్పారన్నారు. కాగా, 12.5 శాతం బ్యాంకులు చార్జ్ చేస్తున్నాయన్నారు. 21వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇవ్వకుండానే, మొత్తం 21వేల కోట్లు ఇచ్చినట్లు సీఎం రేవంత్ ప్రజలను దగా చేస్తున్నారని మండిపడ్డారు. 3, 4 కోట్లకే వడ్డీ లేని రుణాలు, మిగతా 16 వేల కోట్లకు 12 శాతం చొప్పున మహిళలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు పెంచుతామని చెప్పి, 15 నెలలు గడుస్తున్నా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన 5లక్షల పరిమితి వరకే వడ్డీ లేని రుణాలు (విఎల్ఆర్) ఉన్నాయని వీటికి సంబంధించి జీవో విడుదల చేయలేదన్నారు. మహిళా దినోత్సవం నాడైనా పది లక్షలకు పెంచుతూ కానుకగా జీవో ఇస్తారని అనుకున్నామని, కానీ అవే అబద్ధాలు, బీఆర్ఎస్ పై నిందలు తప్ప ఇచ్చింది, చేసింది ఏం లేదంటూ హరీష్ రావు ఫైర్ అయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నయాపైసా కూడా రేవంత్ రెడ్డి సర్కార్ వడ్డీలేని రుణాల కింద విడుదల చేయలేదన్నారు. మహిళ దినోత్సవం నాడు కూడా నిజం చెప్పవా..? రేవంత్ రెడ్డి..? 21వేల కోట్లు ఇస్తే దానికి 2100 కోట్లు వడ్డీ అవుతుందన్నారు. మీ అబద్ధాలు వినలేక మహిళలు వెళ్లిపోయే ప్రయత్నం చేశారన్నారు. మీరుచెప్పిన 21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అనేది శుద్ధ అబద్ధమని, ఒక వేళ మీరు చెప్పింది అబద్ధం కాదని భావిస్తే 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, చెల్లించిన వడ్డీపై లెక్కలతో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

**స్కూల్ యూనిఫాంలపై డబ్బా కొడుతున్నారు**

స్కూల్ యూనిఫాంలను మహిళా సంఘాలకు ఇచ్చామని డబ్బా కొడుతున్నామని, స్టిచింగ్ ఛార్జీగా మేం జతకు 50 రూపాయలు ఇచ్చామని, కానీ 75 రూపాయాలకు రేవంత్ పెంచామని అబద్ధం చెప్పారన్నారు. నిజానికి జతకు ఇచ్చింది 50 రూపాయలేనని, ఒక్కో విద్యార్థికి రెండు జతలు ఇస్తారు. అంటే రెండు జతలకు కలిపి రూ. 50 చొప్పున ఒక్కో మహిళకు బాకీ పడింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. రూ. 75 ఇచ్చింది నిజమయితే ఏ ఊళ్లో ఇచ్చారో చూపించాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. చివరకు మొబైల్ ఫిష్ వ్యాన్లు కూడా తమ ఘనతగా చెప్పుకుంటున్నారని, పీఎం మత్స్య సంపద యోజన కింద 60శాతం సబ్సిడీ వస్తే, మిగతా 40శాతం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ రుణం తీసుకుంటారని దీంట్లో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ ఏముందో ప్రజలకు చెప్పాలని, మీ ఘనతగా చెప్పుకునేందుకు మీకు సిగ్గనిపించడం లేదా అంటూ హరీష్ రావు మండిపడ్డారు. రేవంత్ ప్రమాద బీమా చెక్కుల పంపిణీ పెద్ద జోక్ గా మారిందని, ప్రజా పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా నవంబర్ 7, 2024న వరంగల్లో జరిగిన కార్యక్రమంలో 35 కోట్ల రూపాయల చెక్కును మహిళా సంఘానికి అందిచారని, కానీ అది క్లియర్ కాక 3 నెలల తర్వాత ల్యాప్స్ అయిందన్నారు. దానికి ఇంకో 9 కోట్లు కలిపి, నిన్న 44 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇప్పుడైనా చెక్ పాస్ అవుతుందా లేదంటే ఇదే డ్రామా కొనసాగుతుందా, జూన్ 2కు మళ్లీ ఇదే చెక్కు ఇస్తారా..? అంటూ సీఎం ఇచ్చిన చెక్కు డమ్మీ అయిందంటూ సైటెర్లు వేశారు. సీఎం, డిప్యూటీ సీఎం లు ఇప్పటికైనా ఆ చెక్కులు పొందిన వారికి డబ్బులు వచ్చేలా చూడాలన్నారు.

# అమలైకాదశి ప్రాశస్త్యం..



హిందూ దేశంలో ఏటా జరుపుకునే పబ్బాలలో, పండగలలో ఒక్కొక్కనాడు ఒక్కో వృక్ష పూజ ఆచరణలో ఉంది. బిల్వపత్రం, శమీ వృక్షం, ఆమ్రపుష్పం, అలాగే అమలక ఫల విని యోగం చేయడం సాంప్రదాయసిద్ధంగా వస్తున్నది. కార్తీకం నుండి చైత్రం వరకు ఆరు మాసాలలో అమలకిని పచ్చి దానిని ఏదో విధంగా వాడాలని పెద్దల నిర్దేశం. ఏడాదిలో వచ్చే ఏకాదశులు విష్ణువు చర్యలను బట్టి శయ నైకాదశి, పరివర్తనైకాదశి, ప్రబోధిన్యేకాదశిబీ వ్రత నియమాలను బట్టి నిర్జలైకాదశి, ఫలైకాదశి, వీర పూజనాన్ని బట్టి భీష్మైకాదశి, ఇంద్రైకాదశి ఏర్పడగా, ఒక "పండు" (ఉసిరిక)తో సంబంధించి ఏర్పడింది ఒక్క అమలకి ఏకాదశి మాత్రమే. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్షంలోని ఏకాదశి తిథి నాడు అమలకీ ఏకాదశి ఉపవాసం పాటిస్తారు. ఫాల్గుణ మాసంలో హోలీ పండుగకు ముందు వచ్చే ఏకాదశిని అమలక ఏకాదశి లేదా అమలకి ఏకాదశి అంటారు. ఈ రోజు ఉసిరి చెట్టుకు విశేష పూజలు చేస్తారు. విష్ణు మూర్తి ఈ రోజు ఉసిరి చెట్టులో కొలువుతీరి ఉంటాడని పురాణాలు చెపుతున్నాయి. అంతేకాదు లక్ష్మి దేవి, కుబేరుడు ఈ ఏకాదశి రోజున ఉసిరి చెట్టు సమీపంలో నివాస ముంటారని ప్రతీతి. రాధా కృష్ణులు కూడా హోలికి ముందు వచ్చే ఈ ఏకాదశి రోజున ఉసిరి చెట్టు కింద రాసలీలలాడుతూ ఉంటారని మన పురాణగాథలు చెపుతున్నాయి.

స్మృతి కౌస్తుభం, కృత్యసార సముచ్చయం, తిథితత్వం మున్నగు గ్రంథాలు కార్తీక మాసంలో అమలకి వృక్ష మూలాన ఉసిరిక కాయలతో, ఉసిరిక పత్రితో దైవారాధన చేయాలని, తులసితో పాటు కాయతో కూడిన ఉసిరిక కొమ్మను పూజించాలని, ఉసిరిక చెట్టు నీడన అన్నం వండాలని, ఉసిరిక పండ్లు కలిపిన నీటితో స్నానం చేయాలని, పూర్ణిమ నాడు ఉసిరిక ఫల దానం చేయాలని, శిరస్సు, ముఖం హస్తం, దేహమందు ఉసిరిక పండు ధరించా లని వివరిస్తున్నాయి.

ఉసిరిక చెట్టు నీడ సోకే కొలనులో స్నానం చేయాలని, ఉసిరిక మాని కింద అరుగుమీద ఆవాసం, పూజ, భోజనం చేయాలని పెద్దల ఉవాచ, అలాగే ఫాల్గున మాసంలో మళ్ళీ ఉసిరిక వినియోగం ఉంది. "అమలకే వృక్షే జనార్ధనః" అని అమదేర్ జ్యోతిషి మున్నగు గ్రంథాలు పేర్కొంటున్నాయి. అమ లక వృక్షం జనార్ధన స్వరూపమని, దాని కింద ఏకాదశి వ్రతాన్ని ఆచరించాలని శాస్త్ర వచనం. ఫాల్గుణ శుక్ల ద్వాదశి నాడు అమలకీ వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణి తెలుపుతున్నది. సంస్కృతంలో అమలకానికి గల పర్యాయ పదాలు...అమలకం గుణమును ధరించునదిబీ ధాత్రి - దాది వంటిదిబీ వయస్థ - వయస్సున నిలుపునదిబీ ఫలరవ - సారవంత మైనది. అమృత - అమృతం వంటిది. శీతఫలి - శీతవీర్యము కలది. ప్రాణమును నిలుపునది కనుక ఉసురుకాయ అనునది సార్ధక నామ మని కొందరి భావన.

ఒక పేద ఇల్లాలు ఉసిరికాయలు భిక్ష పెట్టగా, ఆది శంకరులు కనక ధారాస్తవం చెప్పి బంగారు ఉసిరి కాయల వర్షం కురిపించారని చెపు తారు. ఇక వైద్యోపయోగానికి వస్తే... షడ్రసాల్లో ఉప్పు తప్ప మిగతా అన్ని రసాలు దీనిలో ఉన్నాయి. ఇది మహత్తర ఓషధీ గుణం కలది. అమృతా ఫలమనే గ్రంథంలో దాని ఔషధీ గుణాలు, ఫల జాతులు గ్రంథంలో సర్వాంగా ల యొక్క వైద్య, పారిశ్రామిక ఉపయోగాలు, వాగ్భటంలో దీని రసాయనిక, కాయకల్పాది చికిత్స ఉపయోగాలు విపులీకృతమై ఉన్నాయి. "కరతలామలకము" అనే సామెత తెలియని వారుండరు. అనగా అరచేతిలోని ఉసిరి కాయ. ప్రాచీన ఆర్యజ్యోతిర్విద్వాంసులు ఉసిరి కాయను భూగోళమునకు ఉపమగ చూపించారు. అంటే అరచేతి అమలకము వలె గోళ సర్వస్వము ను తెలుసుకున్న వారైనట్లు చెప్పారు. విషయ పరిజ్ఞానం సంపూర్ణంగా ఉంటే కరతలామ లకమనే సామెతను ఉపయోగి స్తారు. సర్వ ప్రపంచ సదృశమై, భగవత్ స్వరూపమై ఉన్నందునే అమలకము దానము నకు ముఖ్యముగా వ్యవహరించ బడుతున్నది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## ఆధునిక యుగంలో అద్భుత ఆవిష్కరణ దూరవాణి

**మార్చి 10... గ్రాహం బెల్ మొదటిసారి టెలిఫోన్ మాట్లాడిన రోజు**



నేడు మనం వాడుతున్న ఫోన్లకు మాతృక అయిన "టెలిఫోన్" అనేదాన్ని కనిపెట్టింది అమెరికాకు చెందిన "అలె గ్జాండర్ గ్రాహంబెల్" అని మనలో చాలామందికి తెలిసే ఉంటుంది. టెలీ ఫోను అంటే... టెలీ అనగా దూర, ఫోను అంటే వాణి... దూరవాణి అని అర్థం. ఇది సాధారణంగా ఇద్దరు, మరికొన్ని సమయాలలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది సంభాషించు కునేందుకు ఉపయోగిస్తుంటారన్న సంగతి మనకు తెలిసిందే. అలెగ్జాండర్ గ్రాహంబెల్ స్కాట్లాండులోని ఎడిన్‌బర్గ్ అనే ప్రాంతంలో మార్చి 3, 1847వ సంవత్సరంలో జన్మించాడు. ఆయన తండ్రి పేరు అలెగ్జాండర్ మెల్‌విల్లే బెల్ (ప్రొఫెసర్) కాగా, తల్లి పేరు ఎలిజా గ్రేస్ గ్రాహంబెల్. చిన్న వయసు నుంచే సహజంగానే అనేక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా గ్రాహంబెల్ కు ఆ రోజుల్లోనే పరిశీలనా శక్తి అధికంగా ఉండేది. తన పక్కింట్లో నివాసముండే తన స్నేహితుడు బెన్ హెర్డ్‌మెన్ సహాయంతో గ్రాహంబెల్ 12 ఏళ్ల ప్రాయంలోనే "ఇన్వెంట్" అనే పేరుతో చిన్న వర్క్‌షాప్‌ను నిర్వహించాడు.

తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్ఛారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు.

బెల్‌లోని విజ్ఞాన తృష్ణకు తల్లి చెవిటితనం కూడా ఓ కారణం. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వ విద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియా లజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్ట గలిగాడు.

లోహపు తీగ చుట్టబడిన ఒక శాశ్వత అయస్కాంతం దగ్గర పల్చని ఇనుప రేకును కంపింపజేస్తే, కంపనాల తీవ్రతకు అనుగుణంగా తీగలో విద్యుత్ ప్రవాహం ఏర్పడు తున్నట్లు బెల్ కనుగొన్నా డు. శబ్దాన్ని ప్రసారం చేయటానికి ఈ సిద్ధంతం బాగా ఉపకరిస్తుందని గ్రహించాడు. థామస్ వాట్సన్ అనే మెకానిక్ తో బాటు దీనికి సంబంధించిన ప్రయోగాలు చేసుకుంటూ అతడు పచ్చిక బయళ్ళలో, మైదానాల్లో, బీడు భూముల్లో తిరుగుతుండే వాడు. జీవితంలో ఎన్నో ఒడిదుడు కులు, అపజయం వెక్కిరించాయి. ప్రోత్సహించేవారు కరువయ్యారు. ఎటు చూసినా నిరాశా నిస్పృహలే తారసిల్లాయి. టెలిఫోన్ ద్వారా నోటిమాటల్ని దూర ప్రదేశాలకు అందించే కృషి చేస్తున్నానని చెబితే నలుగురు నవ్విపోతారేమో అని భయ పడుతూ అజ్ఞాతంగా కాలం గడిపేవాడు. కాబోయే మామ కూడా ఇది అంతా ఒక పగటి కల అని కొట్టి పారేశాడు.

1875 జూన్ లో ఒకరోజు వర్క్ షాప్ కి ఇటూ, అటూ ఉన్న రెండు గదుల్లో ప్రసారిణి, రిసీవర్ లను వుంచి వెల్, వాట్సన్ ప్రయోగాలు చేస్తుండగా ఒకదాని ఇనుపరేకు అయస్కాంతానికి అతుక్కు పోయింది. దాన్ని లాగాలని వాట్సన్ ప్రయత్నించినపుడు బెల్ వద్ద వున్న ఇనుపరేకు కూడా కంపించసాగింది. ఇనుపరేకు దగ్గర చెవి ఉంచగా శబ్దం కూడా వినబడింది. ఒక పక్క ఇనుపరేకును అయస్కాంతానికి చాలా దగ్గరగా ఉంటే ప్రయోగ ఫలితాలు సంతృప్తి కరంగా ఉంటాయని వాళ్ళూ గ్రహించారు. ఇలా కొన్ని నెలలు కృషి చేశాక మొదటి పటిష్ఠమైన టెలిఫోన్ నిర్మించారు. బాటరీ అవసరం లేకుండా ప్రసారిణిలో ఉత్పత్తి అయ్యే అల్ప విద్యుత్ వల్లనే ఇది పనిచేయసాగింది. 1876 మార్చి 10న టెలిఫోన్ ప్రసారిణి బెల్ ఇంటి రెండో అంతస్తు లోనూ, రిసీవర్ ని మొదటి అంతస్తు లోనూ, అమర్చి బెల్ ఫోన్ లో ఇలా మాట్లాడాడు.౹– "మిస్టర్ వాట్సన్, మీతో పనుంది, పైకి రండి" ౹–. ఫోన్ లో మాట్లాదిన తొలి పలుకులుగా ఈ పదాలు ప్రసిద్ధి కెక్కాయి. ఒకటి రెండు నిముషాల్లో మెట్లెక్కి రొప్పుతూ, రొజుతూ వాట్సన్ బెల్ వద్దకు పరుగెత్తి వచ్చి "ఫోన్ పనిచేస్తుంది. మీ మాటలు నాకు వినబడ్డాయి."౹అని అరిచాడు.

ఇలా కనిపెట్టినదే టెలీఫోను. దీనిని 1876 మార్చి 10న గ్రాహంబెల్ మొదటిసారిగా ఉపయోగిస్తూ, వాట్సన్‌తో మాట్లాడారు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.

గ్రహంబెల్ ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు. ఆప్టికల్ టెలి కమ్యూ నికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనా టిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాప కుల్లో గ్రాహంబెల్ కూడా అయన ఒకరు. 1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభు త్వం ప్రధానం చేసే వోల్టా పురస్కా రాన్ని గెలుచుకున్నాడు. దీని విలువ 50,000 ఫ్రాంకులు ( సుమారు 10,000 డాలర్లు).

తన జీవిత కాలమంతా రకరకాల పరిశోధనలతో గడిపిన గ్రాహంబెల్ తన 75 సంవత్సరాల వయసులో చక్కెర వ్యాధికి గురై, 1922 ఆగస్టు 2వ తేదీన మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## స్వాతంత్ర్య సమర యోధుడు
# జి.ఎస్.మేల్కోటే

**మార్చి 10... జి.ఎస్.మేల్కోటే వర్ధంతి**

జి.ఎస్.మేల్కోటే, గా ప్రసిద్ధిచెందిన గోపాలయ్య సుబ్బుకృష్ణ మేల్కోటే సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, వైద్యుడు, పరిపాలనా దక్షుడు. ఆయన సుబ్బుకృష్ణ దంపతులకు ఒడిషా రాష్ట్రంలోని బరంపురంలో 1901 అక్టోబరు 17 విజయ దశమి రోజున జన్మించాడు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎల్.ఎం.ఎస్ పరీక్షలో 1927లో మొదటి తరగతిలో మొదటి వారుగా ఉత్తీర్ణులై బంగారు పతకం అందుకున్నాడు. దేశీయ వైద్య విధానాన్ని, యోగాసనాల ప్రభావా న్ని జోడించి ఉత్తమ వైద్యులుగా ఖ్యాతి పొందాడు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, హైదరా బాదు అధ్యక్షులుగా పనిచేశాడు. ఇతను పతంజలి యోగ పరిశోధనా కేంద్రాన్ని స్థాపించాడు.



స్వతంత్ర భారతదేశంలో ఆయన ఎన్నో బాధ్యతాయుత పదవులు నిర్వహించాడు. హైదరాబాదు శాసనసభలో 1952 నుండి 1956 వరకు సభ్యులై మొదట ప్రజా పనుల శాఖలో తర్వాత ఆర్థిక శాఖలో మంత్రి పదవి నిర్వర్తిం చాడు. ఆయన ముషీరాబాదు నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో రాయ చూరు లోకసభ నియోజకవర్గం నుండి తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికయ్యాడు. 1962 నుండి 1977 వరకు భారత పార్లమెంటు సభ్యుడిగా హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నిక య్యాడు. భారత ప్రభుత్వ ప్రతినిధి గా ఆగ్నేయాసియా ప్రాంతీయ ప్రపంచారోగ్య వ్యవస్థాపక మహాసభ, కామన్ వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ లలో పాల్గొన్నాడు. హైదరాబాదు లోని ఐ.ఎన్.టి.యు.సి. శాఖకు అధ్యక్షు లుగా కొంతకాలం పని చేశాడు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు. 1916లో స్వదేశీ ఉద్యమంలో మొదటి సారిగా పాల్గొన్నాడు.

ఉప్పు సత్యాగ్రహంలో తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం వద్ద, కర్ణాటక రాష్ట్రంలోనూ ఉప్పు తయారుచేసి పోలీసులచే నిర్బంధి తుడై హింసలకు గురయ్యాడు. కరాచీ కాంగ్రెస్ లో హైదరాబాదు ప్రతినిధిగా 1931లో పాల్గొన్నాడు. హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ సభ్యుడై 1942లో క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొన్నాడు. 1947, ఆగస్టు 15 న జాతీయ స్వాతంత్ర్యం సందర్భం గా భారత జాతీయ పతాకాన్ని హైదరాబాదులో ఎగుర వేయటకు ప్రయత్నించి నిజాం ప్రభుత్వం చేత జైల్లో నిర్బంధించ బడ్డాడు. పోలీసు చర్య అనంతరం విడుదలయ్యాడు.

ఆయన సతీమణి విమలాబాయి కూడా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంది. వీరి మాతృభాష కన్నడం అయినా వీరు ఆంధ్ర దేశానికి చేసిన సేవ గణనీయం. మెల్కోటే 1982 మార్చి 10 వ తేదీన పరమ పదించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# సనాతన సాంప్రదాయాల సిరి ధర్మపురి

**ధర్మపురి క్షేత్రంలో మార్చి 10 నుండి 22 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు**

**కోరిన కోర్కెలు తీర్చే ధర్మపురి లక్ష్మీ సమేత నారసింహ (యోగ, ఉగ్ర), శ్రీ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు మార్చి 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు సాంప్రదాయ రీతిలో జరుగను న్నాయి. సర్వ దేవతా మూర్తులను కలిగి 'ధర్మపురిని దర్శిస్తే యమపురి ఉండదు' అని విఖ్యాతి నందిన ప్రాచీన చరిత్ర, పౌరాణిక ప్రాధాన్యత కలిగిన ధర్మపురి క్షేత్రంలో ఏటా ఫాల్గుణ శుక్ల ఏకాదశి నుండి 13రోజులు వరుసగా స్థానిక దైవాల వార్షిక ఉత్సవాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించడం అనాదిగా ఆచరణలో ఉంది. "భూషణ వికాస శ్రీ ధర్మపుర నివాస, దుష్ట సంహార నరసింహ దురితదూర" అనే మకుటంతో భక్తాగ్రేసరుడు శేషప్ప (కాకుస్తం శేషా చలదాసు) రచించిన నరసింహ శతకంలోని పద్యాల మాధుర్యాన్ని ఆస్వాదించని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టు కొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు కేంద్ర బిందువుగా, పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్నది...**



సుప్రసిద్ధ ప్రాచీన ధర్మపురి పుణ్యతీర్థం. అవిభక్త కరీంనగర్ జిల్లా కేంద్రానికి క 71 కిలోమీటర్ల ఉత్తరాన, ప్రస్తుత జగిత్యాల జిల్లా కేంద్రానికి 27 కిలోమీటర్ల ఈశాన్యన, తెలంగాణలోని సుప్రసిద్ధ పుణ్యక్షే త్రంగా, దక్షిణ కాశీగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నది క్షేత్ర రాజం. ప్రధానంగా శివకేశవుల నిలయమై, అపురూపమైన బ్రహ్మ, యమ ధర్మరాజు దైవాలతో త్రైమూర్త్య క్షేత్రంగా, శ్రీలక్ష్మీనర సింహ, రామలింగేశ్వర ఆలయాలు, మసీదు అనాదిగా పక్కపక్కనే కలిగి, పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాలతో... వైష్ణవ, శైవ ముస్లిం, క్రైస్తవ మత సామరస్యానికి ప్రతీకగా నిలచి ఉన్నదీ గోదావరీ తీరస్థ పుణ్యతీర్థం. బ్రహ్మాండ, స్కంధ పురాణాలలో, మడికి సింగన పద్మ పురాణంలో, చెరికొండ ధర్మన్న చిత్ర భారతంలో, కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో, ఏకామ్రనాథుని ప్రతాపరుద్ర చరిత్రలో, నృసింహదాసు మైరావణ చరిత్రలో, పోతనా మాత్యుని నారాయణ శతకంలో, పింగళి సూరనా ర్యుని కళాపూర్ణోదయంలో, శేషాచలదాసు... నరహరి, నృసింహ, నృకేసరి శతకాలలో, కాకతీయా నంతర శాసనాలలో, మధ్యయుగ దాన పత్రాలలో ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం ప్రశంసించ బడింది.

పూర్వం ధర్మవర్మ మహారాజు ధర్మదేవత భక్తుడై, ప్రజలను ధర్మ కార్యోన్ముఖులను చేయడానికి చేసిన తపస్సు ఫలితంగా "ధర్మపురి" నామాంకితయై, నృసిం హుడు భక్తుల కోర్కెల తీర్చేందుకై ఇచ్చట వెలసి యున్నాడని, పురాణాలు స్పష్ట పరుస్తు న్నాయి. గౌతమ మహర్షి, తన బ్రహ్మహత్య పాతకాన్ని పోగొట్టు కునేందుకు పరమశివుని గూర్చి తపస్సు చేసి, ఆయన జటాజూటం నందు గల "గంగా దేవి"ని ధర్మపురికి రప్పించినందున "గౌతమి" "గోదావరి" అని నదీ పేర్లు వచ్చినట్లు స్థల పురాణం విశదపరుస్తున్నది. శ్రీరామచంద్ర స్థాపిత రామేశ్వరాలయం, అక్కపెల్లి రాజేశ్వరాలయం, శ్రీరామాలయం, దత్తాత్రేయ, గౌతమేశ్వర, శ్రీసాయి శివ బాలాజీ, అయ్యప్ప, ప్రసన్నాంజనేయ, భక్తాంజనేయ, యమ ధర్మ రాజు, సంతోషిమాత, సత్యవతీ, మహాలక్ష్మి మందిరాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. రామా యణ, భారత, భాగవతాది పురాణ ఘట్టాలు చెక్కబడిన నృసింహాల యపు కాకతీయుల శిల్పకళకు అద్దం పట్టే కళ్యాణ మంటపం, శివాలయం లోని గణేష చండిక, సప్తమాతృకలు, నల్లశనపు రాతిపై సమంశ పద్ధతిలో చెక్కబడిన శ్రీరామలక్ష్మణ, సీతాదేవిల విగ్రహాలు మిగుల మనోజ్ఞమై ఉన్నాయి. ధర్మపురి క్షేత్రం మొదట జైన, బౌద్ధ యుగము లందు ఆర్ష విద్య ప్రచార కేంద్రమై, విధర్భ రాజ్య పోషణలో మున్యాశ్ర మంగా ఉండేది. తర్వాత శాతవాహన, బాదామి చాళుక్య, రాష్ట్రకూట, కళ్యాణి చాళుక్య, కాకతీ య, రేచర్ల వెలమల మరియు నిజాం రాజుల ఏలుబడిలో అద్వితీయ వైభవాన్ని అనుభవిం చింది. ప్రతాప రుద్రుని కాలంలో ఢిల్లీని ఏలిన అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాఫూర్ సైన్యం క్రీస్తు శకం 1309లో ఇందూరు (నిజామాబాద్) మీదుగా కాకతీయులపై దండె త్తిన సమయంలో ఇచ్చటి నరసింహ ఆలయం, రామేశ్వరాలయాలను ధ్వంసం చేసినట్లు చరిత్ర చెబుతున్నది. 14వ శతాబ్ది మూడవపాదంలో



నారాయణాశ్రమ స్వామి అనే సన్యాసి, నాటి రామగిరి పాలకుడైన ముప్ప భూపతి సేనాని కేశనమంత్రి సాయంతో నారాయణ పురమను మఠంను స్థాపించి, భాహ్మణులకు గృహములను నిర్మింపజేసి, అన్న సత్రాన్ని నెలకొల్పారు. 1724–50 మధ్య ధర్మపురి వాసులు తిరిగి నృసింహాలయాన్ని నిర్మించారు.

### క్షేత్ర ప్రాశస్త్యం

అద్వితీయ మహిమాన్వియైన ధర్మపురి క్షేత్రమున యాత్రికుల సౌకర్యార్థం నివాస స్థానములను కట్టించు వారు భగవత్కటాక్షమున ఉత్తమ భవనముల పొందగలరని, ఇచ్చటి జీర్ణమందిర ములను ఉద్ధరించు వారు వైకుంఠమునందు ఉత్తమ సుఖములను అనుభవించ గలరని, శ్రీనృ సింహుని పూజ కొరకు పూల చెట్లను పెంచు వారు నందనాది వనములతో సౌఖ్యములను అనుభవించగ లరని, శ్రీనృసింహు శాల్యన్న మును, దధ్యన్నమును,పులిహోరను నైవేద్యమిడు వారు అన్నదాతలై భగవత్కటాక్షమునకు పాత్రులగుదురని, నృసింహుని ప్రీతికై క్షేత్రమున బ్రహ్మణులకు భూదానం, గోదానం మరియు హిరణ్యాది దానముల నొసంగువారు ముందు జన్మమున సార్వభౌము లగుదురని, క్షేత్రమున దీనాదులకు, దంపతులకు, బ్రహ్మచారులకు పశు పక్ష్యాదులకు అన్నదాన మొనర్చినచో, నృసింహ కటాక్షమున వారి వారి పితృ దేవతలు మోక్షమును పొంద గలరని, శౌనకాది మహర్షులకు నైమిశారణ్యము నందు సూత పౌరాణికులు వివరించినట్లు స్కంధ పురాణాంతర్గత ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం విశద పరుస్తున్నది.

### నరసింహ అవతార ప్రత్యేకత

రామకృష్ణాది అవతారములవలె గాక , నిర్యాణం లేని శాశ్వత అవతారమైన శ్రీనరసింహుని జయంతి, హిందూ పండగలలో అత్యంత ఆధ్యా త్మిక ప్రాధాన్యత నొందింది. వైశాఖ శుద్ధ చతుర్దశి పుణ్య తిథియందు ఉద్భవించిన నారసింహుని పూజలతో, అకాల మృత్యుభయ ముండదని, దుష్ట గ్రహ బాధలు, పైశాచిక చేతబడుల ప్రయోగాలను తిప్పికొట్టే శక్తి నారసింహ మంత్రానికి గల దని భక్తుల, సాంప్రదాయాచరణాసక్తుల ప్రగాఢ విశ్వాసం. "ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం: నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం" అనే మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శత్రు జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకాశాలు కాని తొడలపై, సజీవము నిర్జీవ మూ కాని చేతిగోళ్ళతో, హిరణ్య కశిపుని చీల్చి భక్త జన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, అంకుశ, పాశు, పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అమారాలకు భిన్నం..

### 13రోజుల బ్రహ్మోత్సవాలు

ఈ సంవత్సరం మార్చి 10 వతేదీ సోమ వారం నుండి 22వ తేదీ శని వారం వరకు, ప్రధానంగా మార్చి 11 వ తేదీ గోధూళి సుముహూర్తంలో స్వామి వారల కల్యాణోత్సవం, 14,15,16, తేదీలలో వరుసగా... బ్రహ్మ పుష్కరిణీ (కోనేరు)లో సాయంత్రం శ్రీ యోగానంద నరసింహ, శ్రీ ఉగ్ర నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారల తెప్పోత్సవం, డోలోత్సవంబీ 19న సాయంత్రం రథోత్సవం, 20,21,22 తేదీలలో ముగ్గురు స్వామి వారల ఏకాంతోత్సవాలు ఘనంగా, సంప్రదాయ రీతిలో జరుగ నున్నాయి. నిత్య ఆరాధనలతో పాటు ప్రత్యేక, పూజాదికాలు నిర్వహించ నున్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధ్యక్షతన, దేవస్థానం ఏసీ, ఈఓ శ్రీనివాస్, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, వివిధ ఆలయాల అర్చకులు, సిబ్బంది, కార్యక్రమాల ఏర్పాట్ల నిర్వహణలలో నిమగ్నమై ఉన్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి పూలే

**తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే**

మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి పూలే. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశు ్యల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం సల్పిన అభ్యుదయ వాది ఆమె. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ మూర్తి. సమాజపు కట్టు బాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారత దేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయు రాలుగా పాఠశాలలు ప్రారంభించిన ధీశాలి. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ న్యాయవాది. మహిళా శిరోముండ నానికి వ్యతిరేకంగా పోరాడిన సాంప్రదాయ వ్యతిరేకి. భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపిన సంస్కరణ వాది. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇదే.



సావిత్రి పూలే (3 జనవరి 1831–10 మార్చి 1897) గొప్ప సంఘ సంస్కర్త, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుం దని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసిం చారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులకు వ్యతిరే కంగా సమష్టిగా పోరాటం చేసారు. కలిగిన చాలా మందికి ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.

సావిత్రీ బాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న ఒక రైతు కుటుంబంలో జన్మించారు. ఆమె కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. బంధువులు నిజామాబాద్ జిల్లా లో బోధన్, నాందేడ్ కొండల్ వాడి ప్రాంతంలో , అదిలాబాద్ ప్రాంతపు చుట్టుపక్కల మున్నూరు కాపులు వారికి చుట్టాలు. ఆమె తన 9వ యేట 12 ఏళ్ళ జ్యోతిరావు పూలెను 1840లో వివాహ మాడారు. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. భర్త ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతు రాలై నారు. అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశా లను ప్రారంభించారు. ఆ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చే వారు. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా "నా విధిని నేను నిర్వహిస్తున్నాను" అని చెప్పే వారు. ఆమె సాగిం చిన విద్యా ఉద్యమానికి తక్కువ సమయం లోనే సహకారం గుర్తింపు లభించాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటా యించాడు. కొంత మంది పుస్తకాలు సేకరిం చారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు. 1851లో మరో పాఠశాల ప్రారంభించారు. ఉపాధ్యాయురాలిగా

అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు లాంటి హక్కు లు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, సనాతన సంప్రదాయా లను, ఆధి పత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయు రాలుగా పాఠశాలలు ప్రారంభించి,12 మే 1848న దేశంలో బహుజ నులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారం భించి ఉచిత విద్యను అందించారు.దళితుల, స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18ఏళ్ళు మాత్రమే.ఆమె జీవితకాలంలో మొత్తం 52పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈక్రమంలో అనేకదాడులను, అవ మానాలను ఎదుర్కొనడమే కాక,1849లో పూలే,సావిత్రీ బాయి దంపతు గృహబహిష్కారానికి గురి అయినారు.

### సామాజిక విప్లవకారిణిగా

ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమ స్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852 లో మహిళా సేవామండల్ పేరున మహిళా సం ఘాన్ని కూడా స్థాపించింది. లింగ సమస్యలకు తోడుగా, కుల పితృస్వామ్య వ్యవస్థల అణచి వేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఆ సంస్థ కృషిచేసింది.

కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873 లో తన భర్త మహాత్మా పూలేతో కలసి "సత్యశోధక్ సమాజ్ "ను ప్రారం భించి బాల్య వివాహాలకు, మూఢ నమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా, వితంతువు పునఃర్వివాహాల కొరకు అసమాన వ్యవస్థకు వ్యతి రేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యం లోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. ఖండించి, క్షురకులను చైతన్య పరిచి వితంతువులకు శిరో ముండనం చేయబోమంటూ క్షురకుల చేత 1860లో సమ్మె చేయించారు. తరువాత 1873 సెప్టెంబరు 24న "సత్యసోధక్ సమాజ్" అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, ఉద్యమాన్ని నడిపారు. ఆ సత్యసోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రీ బాయి నేతృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శు భ కార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబరు 25న భార్యను కోల్పోయిన ఒక యు వకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యసోధక్ సమాజ్ ఆధ్వర్యన సావిత్రీబాయి వివాహం జరిపిం చారు.1868 నుంచి సావిత్రీబాయి అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒక సారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడి నప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువు వాతపడిన కుటుంబాల లోని అనాథ బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు.తమ పాఠశాలల్లో విద్యార్థు లకు మధ్యాహ్న భోజనం ప్రారంభించారు. సావిత్రీ బాయి సంఘ సంస్కర్తగానే గాదు, రచయిత్రిగా కూడా పేరెన్నిక గన్నా రు. 1854లోనే ఆమె తన కవితా సంపుటి 'కావ్యపూలే'ను, మరో కవితా సంపుటి 'పావన కాశీ సుభోధ్ రత్నాకర్'ను 1891లో ప్రచురించారు. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892లో పుస్తక రూపంలో వచ్చాయి.

జ్యోతీరావు పూలే 1890 నవంబరు 28న మరణించడంతో సావిత్రీబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగి పోయి కూడా, దుఃఖంలో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇదే. పూలే మరణాంతరం సత్యసోధాక్ సమాజ్ భాధ్యతను స్వీకరించి నడిపించారు. 1897 లో ప్లేగు వ్యాధి, పూణే నగరాన్ని వణికించింది. నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. అయినా సావిత్రీబాయి పూలే కొడుకు యశ్వంత్ తో కల్సి వ్యాధి గ్రస్తులకు సేవ చేసారు.1896–97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు పేదలకు జోలెపట్టి విరాళాలు సేకరించి అందిం చారు. ప్లేగువ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించారు. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి కులాలకి చెందిన దళిత చిన్న పిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడారు. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకు సోకి మార్చి 10,1897లో మరణిం చారు. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రి యలు జరిపించాడు. సావిత్రి బాయి జయంతిని భారతదేశ "మహిళా ఉపాధ్యాయుల దినోత్స వం"గా జరుపు కుంటారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాంపును విడుదల చేసింది. పూణె విశ్వ విద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారు.

రామ కిష్టయ్య సంగన భట్ల ...
9440595495

## వీడిన ఉత్కంఠ.. అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ



**అమరావతి, మార్చి9 (నినాదం న్యూస్):** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ముగ్గురు అభ్యర్థుల పేర్లను తెలుగు దేశం పార్టీ ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్రతోపాటు బీటీ నాయుడు పేర్లను ఆదివారం సాయంత్రం ఆ పార్టీ ప్రకటించింది. ఈ ముగ్గురు పేర్లను ఎంపిక చేయడంలో.. ఆ పార్టీ అధిష్టానం తీవ్ర కసరత్తు చేసిందని తెలుస్తోంది. మరోవైపు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బరిలో దిగేందుకు ఆశావహుల సంఖ్య భారీగా ఉంది. దీంతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. 2027లో మరోమారు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని.. వాటిలో ఛాన్స్ ఇస్తామని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చెప్పమన్నారంటూ ఆశావహులకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు స్వయంగా ఫోన్ చేసి వివరించారు. ఆ కొద్ది సేపటికే పార్టీ అధిష్టానం ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతీ కుమార్తె కావలి గ్రీష్మ. అలాగే ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన బీదా రవిచంద్రతోపాటు చిత్తూరు జిల్లాకు చెందిన బీటీ నాయుడులకు ఎంపిక చేశారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రాంతాల నుంచి ముగ్గురిని ఎంపిక చేసినట్లు అయింది. మరోవైపు మార్చి 20వ తేదీన ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక కూటమిలోని మిత్ర పక్షాలైన బీజేపీ, జనసేనకు రెండు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించారు. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు కేటాయించారు. దీంతో ఆయన ఈ ఎన్నికల్లో నామినేషన్ సైతం దాఖలు చేశారు. ఇక బీజేపీకి చివరి నిమిషంలో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించారు. ఆ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారనే అంశంపై ఉత్కంఠత నెలకొంది. ఇంకోవైపు అభ్యర్థి ఎంపికపై ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కసరత్తు చేస్తున్నారు. ఆ క్రమంలో ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతోపాటు మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర బీజేపీ నేత మాధవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరిద్దరిలో ఒకరు జాక్ పాట్ కొట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థి ఎంపికపై పార్టీ అధినేత్రి పురందేశ్వరి.. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతోన్నారు. దీంతో అభ్యర్థి ఎవరనేది ఈ రోజు రాత్రి లేకుంటే సోమవారం ఉదయం ఖరారు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## అంబులెన్సులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు..



**విజయవాడ, మార్చి9 (నినాదంన్యూస్):** నగరంలో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కదులుతున్న అంబులెన్సులో మంటలు చెలరేగి భారీ ప్రమాదం సంభవించింది. ఓ ప్రైవేటు ఆస్పత్రికి రోగి బంధువులు ఫోన్ చేశారు. కుటుంబసభ్యుడి ఆరోగ్యం బాగోలేదని వెంటనే రావాలని కోరారు. ఆస్పత్రి యాజమాన్యం సూచనల మేరకు 108 అంబులెన్స్ డ్రైవర్.. రోగి ఇంటికి బయలుదేరాడు. అయితే రోడ్డుపై అంబులెన్స్ వెళుతున్న సమయంలో వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇతర వాహనదారులు అప్రమత్తం చేయడంతో రహదారిపైనే అంబులెన్స్ ఆపేసి డ్రైవర్ దిగిపోయాడు. భారీగా మంటలు చెలరేగడంతో అగ్నిమాపక యంత్రానికి స్థానికులు సమాచారం అందించారు. అయితే వారు వచ్చే లోపే వాహనం పూర్తిగా దగ్ధమైంది. మరోవైపు మంటలు భారీగా వ్యాపించడంతో ప్రక్కనే ఉన్న సిటీ బస్టాప్ సైతం తగలబడింది. ప్రమాద సమయంలో వాహనంలో ఎవ్వరూ లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిప్రమాద ఘటనలో ప్రాణనష్టం జరగనప్పటికీ భారీగానే ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## బోరుగడ్డ అనిల్ వీడియోపై పోలీసుల సీరియస్



**అనంతపురం, మార్చి9 (నినాదంన్యూస్):** రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ వీడియోపై అనంతపురం పోలీసులు సీరియస్ అయ్యారు. ఫోర్జరీ మెడికల్ సర్టిఫికెట్ విషయాన్ని దాచి వీడియోలో మొసలి కన్నీరు కార్చిన బోరుగడ్డ అనిల్ 111సెక్షన్ వర్తించందంటూ వీడియో రిలీజ్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ టౌన్ సిఐ సాయినాథ్ వేధించారంటూ ఆరోపించడం వెనుక బోరుగడ్డ అనిల్ బెదిరింపు ధోరణి ఉందని, బోరుగడ్డ కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. తెలంగాణాలో ఉంటూ వీడియో రిలీజ్ చేసినట్లు అనంతపురం పోలీసులు గుర్తించారు. కాగా ఇప్పటికే అనిల్ బెయిల్ రద్దు చేయాలంటూ కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. మరోవైపు బెయిల్ కోసం ఫోర్జరీ సర్టిఫికెట్ సృష్టించిన దానిపై పూర్తి ఆధారాలతో గుంటూరు పోలీసులు అనంత పోలీసులకు నివేదిక అందచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలకు పాల్పడిన రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్... పోలీసులు తనకోసం గాలిస్తున్న విషయం తెలుసుకుని తాజాగా ఓ వీడియో విడుదల చేశాడు. గతంలో దందాలు, దౌర్జన్యాలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌ను ఇష్టమొచ్చినట్టు దూషించిన కేసుల్లో అరెస్టయి ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై అజ్ఞాతంలో ఉన్న సంగతి తెలిసిందే. హైకోర్టు నుంచి బెయిల్ పొడిగింపు కోసం ఫోర్జరీ మెడికల్ సర్టిఫికెట్ సమర్పించిన విషయాన్ని దాచి ఆ వీడియోలో మొసలి కన్నీరు కార్చాడు. తన తల్లి కోసమే బెయిల్‌పై వచ్చినట్లు చెప్పుకొచ్చాడు. రాజ్యాంగబద్ధంగానే తనకు బెయిల్ వచ్చిందన్నాడు. తనకు న్యాయవ్యవస్థపై గౌరవం ఉందని, ఈ విషయంలో ఎటువంటి తీర్పు ఇచ్చినా స్వాగతిస్తానని చెప్పుకొచ్చాడు. హైకోర్టుకు ఫోర్జరీ లెటర్ సమర్పించిన విషయాన్ని ప్రస్తావించకుండా ప్రజలను, మీడియాను, కోర్టులు, పోలీసులను సైతం తప్పుదారి పట్టించేలా వీడియో విడుదల చేశాడు. తన నైజాన్ని మరోసారి ప్రదర్శించి, కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశాడు. తన హత్యకు కుట్ర జరుగుతోందంటూ ఆందోళన చెందుతున్నట్లు మాట్లాడాడు. తనకు గానీ, తన కుటుంబానికి గానీ హాని జరిగితే సీఎం, డిప్యూటీ సీఎం, లోకేశ్ బాధ్యత వహించాలన్నాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని గమనిస్తున్న పోలీసులు బోరుగడ్డ వెనుక బలమైన శక్తులు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. జైలు నుంచి విడుదలయినప్పటి నుంచి బోరుగడ్డ ఎవరెవరిని కలిశాడు? అనే దానిపై ఆరా తీస్తున్నారు. సోషల్ మీడియాలో వైరల్ చేసిన వీడియోను ఎక్కడి నుంచి విడుదల చేశాడు? అనేదానిపై ఆధారాల్ను సకరిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో టెక్నికల్ బృందం పూర్తిస్థాయిలో వివరాలు సేకరిస్తోంది. తాను తల్లితో చెన్నైలోనే ఉన్నట్లు బోరుగడ్డ చెప్పినప్పటికీ ఆయన తెలంగాణలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆయనకు వైసీపీ నాయకులు ఆశ్రయం ఇచ్చినట్లు కూడా పోలీసుల దృష్టికివచ్చింది.

## జగన్ రాజకీయాల నుంచి తప్పుకో

### - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విసుర్లు



**నెల్లూరు, మార్చి9(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపణలు చేశారు. (ఆదివారం) నెల్లూరు నగరంలోని మంత్రి ఆనం నివాసంలో కార్యకర్తల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావే శంలో ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో కార్యక ర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఎం సహాయనిధి నుంచి 27 కుటుంబాలకు రూ.48,63, 613లు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని గుర్తుచే శారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారా యణరెడ్డి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీకి మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక అసెంబ్లీకి రాకుండా జగన్ పారిపోయారని విమర్శిం చారు. ఆయన ఇంట్లో కూర్చొని ప్రశ్నలు అడిగితే, అసెంబ్లీలో తాము సమాధానం చెప్పాలా అని నిలదీశారు. ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం చట్టాలు చేసే, చర్చలు జరిపే గౌరవ సభ అసెంబ్లీ అని చెప్పారు. అలాంటి శాసన సభ అంటే జగన్‌కు కనీస గౌరవం లేదా అని ప్రశ్నించారు. వైసీపీలో గెలిచిన ఎమ్మెల్యేలు మనోవేధన చెందుతున్నారని అన్నారు. కనీసం వారినైనా సభకు రానివ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత వైసీపీకి లేదన్నారు. ఏపీలో అరాచక వాదులకు తావులేదని చెప్పారు. రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీలో అధికారపక్షాన్ని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ మద్దతిచ్చిన అభ్యర్థులని ప్రజలు ఓడగొట్టారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు.

**ఏపీ గవర్నర్‌ను వైసీపీ నేతలు అగౌరవపరిచారు**

'ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌పై వైసీపీ నేతలు పేపర్లు చించి వేసి అగౌరవపరిచారు. గవర్నర్‌కు ఏ రాజకీయ పార్టీతో సంబంధం ఉండదు. వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని జగన్ కోపంగా ఉన్నాడు. జగన్‌కు రాజ్యాంగంపై గౌరవం లేదు. ప్రజలపై సదాభిప్రాయం లేదు. జగన్ పత్రిక సాక్షి సమావేశాలు పెట్టి అడిగితే చట్ట సభల్లో తమను సమాధానం చెప్పమనడం హాస్యాస్పదం. వైసీపీకి రాజకీయ పార్టీగా కొనసాగే నైతిక హక్కు లేదు. జగన్ స్వతహాగా రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచిది. లేదంటే ప్రజలే కనీసం ఒక్క సీటు కూడా లేకుండా తగిన శాస్తి చేస్తారు. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేకపోతే దేశాన్ని విడిచి జగన్ వెళ్లిపోవాలి. జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేశాడు. కూటమి ప్రభుత్వం 20 ఏళ్ల పాలన చేస్తే కూడా ఆంధ్రప్రదేశ్ అప్పులు తీరవు. గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది. వైసీపీ పాలనలో గెలిచిన సర్పంచ్‌ల సమస్యలను జగన్ పట్టించకోలేదు' అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దేశ, రాష్ట్ర చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టం



**అమరావతి, మార్చి9(నినాదంన్యూస్):** నెల్లూరు రూరల్ నియోజక వర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం ఒక్క రోజే 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తులో చేపట్టడంపై మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని అభినందిస్తూ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. శ్రీధర్ రెడ్డి ఒకే రోజు 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించారని నారా లోకేష్ తెలిపారు. దేశ, రాష్ట్ర చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టమని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుంది అనడానికి ఇదొక ఉదాహరణ అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. కాగా.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కొత్త వరవడిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సృష్టించారు. ఒక్క రోజులోనే 105 అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. దేశ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించే పనిలో ఎమ్మెల్యే కోటం రెడ్డి, ఆయన సోదరుడు గిరిధర్ రెడ్డి ఉన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలతో 105 అభివృద్ధి పనులకు కోటంరెడ్డి సోదరులు శంకుస్థాపనలు చేస్తున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఒక్క రోజులో 105 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## క్షేత్రస్థాయిలో విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి



**బాపట్ల జిల్లా, మార్చి9 (నినాదంన్యూస్):** మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి ప్రభుత్వ కళాశాలలు అవసరమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లెలో ప్రభుత్వ నూతన పాలిటెక్నిక్ కళాశాల భవనాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఈ పాలిటెక్నిక్ కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని మాటిచ్చారు. అవసరమైతే సీఎస్ఆర్ నిధులు తీసుకొచ్చి పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయి నుంచి విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రతి క్లాసుకు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సమన్వయం కోసం పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారని చెప్పారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం బుక్స్, దుస్తులు, షూస్, బ్యాగులు అన్నీ ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. జీవితంలో కీలక దశలో ఉన్న పాలిటెక్నిట్ విద్యార్థులు ఇప్పుడే తమ జీవితానికంటూ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని సూచించారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ విద్యారంగానికి సీఎం చంద్రబాబు అవసరమైన నిధులను కేటాయిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## గుంటూరు అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని కీలక నిర్ణయం



**గుంటూరు జిల్లా,మార్చి9 (నినాదంన్యూస్):** గుంటూరు ప్రాంతానికి 100 ఎలక్ట్రానిక్ బస్సులు సాంక్షన్ అయ్యాయని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పీపీపీ పద్ధతిలో ఈ బస్సులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఆదివారం గుంటూరులో అధికారులతో కలసి ఆర్టీసీ బస్టాండ్‌ను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నజీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. ఎలక్ట్రానిక్ బస్సులు రావాలంటే 5 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు కావాలని అన్నారు. 22 ఎకరాల్లో ఆర్టీసీ బస్టాండ్ విస్తరించి ఉందని వివరించారు. 15 ఎకరాలు బస్టాండ్ సమీపాన్ని ఆధునికీకరణ చేస్తామని అన్నారు. మిగతా 5 ఎకరాలు ఎలక్ట్రానిక్ బస్సుల కోసం ఉపయోగిస్తామని తెలిపారు. బస్టాండ్‌లో ఉన్న బస్సు గ్యారేజ్‌ని వేరే చోటుకు మార్చే ఆలోచన ఉందని చెప్పారు. బస్ స్టేషన్‌కు పేదవారు ఎక్కువగా వస్తారని అన్నారు. అలాంటి వారికి ఆధునికీకరణతో బస్టాండ్ ఉండేలా చేస్తామని చెప్పారు. బస్టాండ్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి సౌకర్యాలు అందించేలా అధికారులు పని చేయాలని పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు.

## అరసవెల్లి సూర్యనారాయణ స్వామి భక్తులకు తీవ్ర నిరాశ




**శ్రీకాకుళం, మార్చి9 (నినాదంన్యూస్):** అరసవెల్లి సూర్యనారాయణ స్వామి భక్తులకు తీవ్ర నిరాశ కలిగింది స్వామివారి మూలవిరాట్‌ను సూర్య కిరణాలు తాకలేదు. సూర్యకిరణాలు మూల విరాట్ పాదాలను తాకే అద్భుత దృశ్యాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకున్నారు. మబ్బులు, పొగమంచు కారణంగా కిరణ స్పర్శకు అంతరాయం ఏర్పడింది. దీంతో భక్తులు నిరాశతో వెనుదిరిగారు. ఉత్తరాయణం, దక్షిణాయనం మార్పుల్లో భాగంగా ప్రతీ ఏటా ఉత్తరాయణం మార్చి 9,10 తేదీలలోను దక్షిణాయణం అక్టోబర్ 1,2 తేదీ లలో స్వామి వారి మూలవిరాట్టును సూర్య కిరణాలు తాకడం ఆనవాయితీగా వస్తోంది. మరి సోమవారం అయినా భక్తులకు ఆ అదృష్టం దక్కుతుందో లేదో చూడాలి. కాగా సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయనానికి మారే సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 9, 10 తేదీల్లో తెల్లవారుజామున భానుడి కిరణాలు అరసవల్లి ఆల యం లోని మూల విరాట్టును తాకే అవకాశం ఉందని ప్రధాన అర్చ కుడు ఇప్పిలి శంకరశర్మ, ఈవో వై.భద్రాజీ ప్రకటనలో తెలిపారు. ఆది వారం కావడం, అదే రోజు సూర్యకిరణాలు తాకనుండటంతో ఆ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న నేపథయంలో ఆ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## జనసేన ఎమ్మెల్యేను కలిసిన కేంద్రమంత్రి..



**పశ్చిమగోదావరి, మార్చి9 (నినాదం న్యూస్):** పీఏసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన భీమవరం జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులను ఆదివారం కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ కలిశారు. ఈ సందర్భంగా పులపర్తి రామాంజ నేయులతో పలు కీలక విషయాలపై చర్చించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులను శ్రీనివాస్ వర్మ అభినందించారు. ఈ సందర్భంగా మీడియాతో శ్రీనివాస్ వర్మ మాట్లాడారు. పులపర్తి రామాంజ నేయులు మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి అని శ్రీనివాస్ వర్మ చెప్పారు. పీఏసీ చైర్మన్ అంటే కేబినెట్ మంత్రి కంటే కీలకమైన బాధ్యత అని శ్రీనివాస్ వర్మ చెప్పారు. సీనియర్ శాసనసభ్యులకు మాత్రమే అటువంటి అవకాశం దొరికే పరిస్థితి ఉంటుందని వివరించారు. పీఏసీ చైర్మన్ పదవి సాధారణంగా ప్రతిపక్షంలో ఉండే పార్టీకి ఇచ్చే సంప్రదాయం ఉందని అన్నారు. రాజ్యాంగంలో లేకపోయినా సాంప్రదాయం చాలా సంవత్సరాలుగా ఉందని చెప్పారు. పీఏసీ చైర్మన్ బాధ్యత ఏదైతే ఉందో ఒక చట్టబద్ధమైనటువంటి కీలకమైన సంస్థ అని తెలిపారు. కేంద్రంలో కాగ్ ఎలా ఉంటుందో.. అలాగే పీఏసీ చైర్మన్‌కు అన్ని శాఖల మీద రివ్యూ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులకు కేబినెట్ హోదా కలిగిన పీఏసీ చైర్మన్ రావడం తనకు చాలా సంతోషంగా ఉందని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. పాలకొల్లు నిమ్మల ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ధర్మారావు ఫౌండేషన్ స్ఫూర్తితో తాను కూడా తన నాన్న సూర్యనారాయణ రాజు పేరిట త్వరలో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేస్తున్నానని ప్రకటించారు. విద్యాభివృద్ధి, నిరుద్యోగుల కోసం మంత్రి నిమ్మల రామానాయుడు నిర్వహిస్తున్న ఈ కోచింగ్ సెంటర్‌కు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ రూ. 5 లక్షలు వ్యక్తిగత విరాళం ప్రకంచారు.

**కార్మికుల భద్రతే లక్ష్యం: మంత్రి వాసం శెట్టి సుభాష్**

ఏపీలో కార్మికుల భద్రతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఇవాళ అనకాపల్లి జిల్లాలో మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ... అనకాపల్లి జిల్లాలో అధికంగా ప్రమాదకర రసాయన పరిశ్రమలు ఉన్నాయని చెప్పారు. వీటిలో భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్రంలోనే తొలిసారిగా భద్రతా వారోత్సవాలను ఇక్కడి నుంచి ప్రారంభిస్తున్నామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం కార్మికుల భద్రతను గాలికి వదిలేసిందని విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వానికి పరిశ్రమల యాజమాన్యం ఎంత ముఖ్యమో.. ఇక్కడ పనిచేసే కార్మికుల భద్రతా అంతే ముఖ్యమని చెప్పారు. భద్రతా చర్యలతో కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి వాసం శెట్టి సుభాష్ పేర్కొన్నారు.

## మహిళలు ధైర్యంగా ఉండాలి

### - హోంమంత్రి అనిత ఆసక్తికర వ్యాఖ్యలు

**విశాఖపట్నం, మార్చి9 (నినాదంన్యూస్):** కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో ఇవాళ (ఆదివారం) ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా మెడికల్ కాలేజ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్టీఆర్ వైద్యసేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, అధికారులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నర్సులతో కలిసి హోం మంత్రి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. మహిళలు ఎప్పుడు మహరాణులేనని చెప్పారు. రోగులను నర్సులు ఎప్పుడు అమ్మలా చూసుకుంటారని అన్నారు. మహిళలు లేకపోతే పురుషులు లేరని హోం మంత్రి అనిత చెప్పుకొచ్చారు. మహిళ జీతం ఆశించకుండా తల్లిలాగా పని చేస్తుందన్నారు. గతంలో మహిళా సాధికారత కోసం మహిళలు పోరాటాలు చేశారని చెప్పారు. ప్రస్తుతం పురుషులు కన్నా మహిళలే ఎక్కువ అని తెలిపారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని చెప్పారు. ఆడపిల్లలతో పాటు మగ పిల్లలను కూడా భద్రతగా,బాధ్యతగా పెంచాలని హోం మంత్రి అనిత సూచించారు. ఒక వైపు ఉద్యోగం, మరోవైపు ఇంటిని చూసుకుంటూ విజయవంతంగా మహిళలు ముందుకు వెళ్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని చెప్పారు. తమ తమ వృత్తుల్లో మహిళలు ధైర్యంగా ఉండాలని అన్నారు. నర్సుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. కేజీహెచ్‌లో ప్రతీ వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శక్తి యాప్‌ను మహిళలు వినియోగించుకోవాలని హోం మంత్రి అనిత సూచించారు.

## బీజేపీని వరించిన అదృష్టం..




**అమరావతి, మార్చి9(నినాదంన్యూస్):** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది. ఈ నేపథ్యంలో టీడీపీలో ఎమ్మెల్సీ ఆశావహ అభ్యర్థులు సంఖ్య భారీగా పెరిగింది. ఈ టికెట్ పొందేందుకు ఎవరికి వారు.. తమ మార్గంలో తమ వంతు ప్రయత్నాలు ఇప్పటికే ముమ్మరం చేశారు. దీంతో టీడీపీ ఎమ్మెల్సీ ఆశావహ అభ్యర్థులకు పార్టీ హైకమాండ్ నుంచి వరుసగా ఫోన్లు వెళ్తున్నాయి. ఆ క్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు.. స్వయంగా రంగంలోకి దిగి.. ఈ సారి టికెట్ ఇవ్వలేక పోతున్నామంటూ పలువురు నేతలకు స్వయంగా ఫోన్ చేసి పరిస్థితిని వివరిస్తున్నారు. 2027.. కోటాలో అవకాశం కల్పిస్తామని పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు చెప్పమన్నారంటూ సదరు ఆశావహులకు ఫోన్‌లో పార్టీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతోన్నాయి. వీటికి మార్చి 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని జనసేన పార్టీకి చెందిన నాగబాబుకు టీడీపీ కేటాయించింది. మరో ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీకి ఇవ్వాలని టీడీపీ నిర్ణయించింది. చివరి నిమిషంలో తమకు ఓ సీటు కేటాయించాలని బీజేపీ హైకమాండ్ పట్టు బట్టింది. దీంతో ఓ స్థానాన్ని ఆ పార్టీకి టీడీపీ కేటాయించింది. ఈ స్థానాన్ని బీజేపీలో ఎవరికిస్తారనే అంశంపై తీవ్ర చర్చ కొనసాగుతోంది. ఇక మిగిలిన మూడు స్థానాలకు టీడీపీ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడితోపాటు ఆ పార్టీ అగ్రనేతలు కసరత్తు చేస్తున్నారు. అయితే పిఠాపురం నుంచి గతంలో గెలుపొందిన వర్మకు ఈ సారి నో టికెట్ అని చెప్పినట్లు తెలుస్తోంది. అలాగే టీడీ జనార్దన్, డి, రామారావు, పి. అశోక్ బాబు, పార్టీ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ మాల్యాద్రి తోపాటు మాజీ మంత్రి కె.ఎస్. జవహర్‌కు సైతం ఈ సారికి సారి అంటూ స్పష్టం చేసినట్లు ఓ చర్చ అయితే సాగుతోంది. మరోవైపు మూడు స్థానాలు ఎవరికి కేటాయిస్తారనే ఉత్కంఠత పార్టీలో నెలకొంది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో కూటమి 164 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే బీజేపీ, జనసేనతో టీడీపీ కలిసి వెళ్తోంది. దీంతో ఆ పార్టీ మిత్ర ధర్మం పాటిస్తోంది. ఆ క్రమంలో జనసేన, బీజేపీకి ఒక్కో స్థానాన్ని కేటాయించి.. మిగిలిన మూడు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను నిలపనుంది. ఆ అభ్యర్థుల ఎవరినేది ఒకటి రెండు రోజుల్లో తెలిపోనుంది. మరోవైపు కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం జరుగుతోన్న ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు కావడంతో ఇవి ప్రాధాన్యత సంతరించుకొంది. అంతేకాదు.. గత జగన్ ప్రభుత్వ హయాంలో సైతం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సైతం టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పంచుమర్తి అనురాధా అనుహ్యంగా విజయం సాధించారు. దీంతో నాటి జగన్ ప్రభుత్వం.. తన పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసిన విషయం విధితమే. ఇంకోవైపు.. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. దీంతో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలప లేదు. ఓ వేళ నిలిపినా.. గెలుపు దక్కదనే విషయం ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు సుస్పష్టంగా తెలుసన్న సంగతి అందరికి తెలిసిందే.

# మైసిగండి మైసమ్మను దర్శించుకున్న వంశీచంద్ రెడ్డి



**మహేశ్వరం, మార్చి 9 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండిలో కల్వకుర్తి నియోజకవర్గం డబ్ల్యుసి మెంబర్ వంశీ చంద్ రెడ్డి, పిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు పార్టీ శ్రేణులు సభ్యుల మధ్య ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లుగా డబ్ల్యుసి నెంబర్, పిసిసి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలో ని సన్మార్గం ఉంటుందని లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. మహాశివరాత్రి హోలీ పండుగ శుభాకాంక్షలు మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో నిత్యం పూజ పునస్కారాలు జరుగుతునే ఉంటుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని భగవంతుని చేరువ కావాలని, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. స్థానిక సమస్యలు ఏమన్నా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను డబ్ల్యుసి మెంబర్ ఈ సందర్భంగా కోరారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పరుచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తులు ప్రత్యేక వారికి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమనగల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ యాట నరసింహ ముదిరాజ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ్ పూర్ తండా మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు వాంకడవత్ హనుమాన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవహర్ లాల్ నాయక్, అనిల్ గౌడ్, తులసిరామ్ నాయక్, కేతావత్ హిరాసింగ్ నాయక్, అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, మార్చి09(నినాదం న్యూస్):**నూతన దంపతులను మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దీవించి ఆశీర్వదించారు. ఆదివారం రఘునాథపాలెం మండలం కోర్లబోడుతండా బిఆర్ఎస్ నాయకుడు భూక్యా శంకర్ కుమారుడు బావోసింగ్ వెడ్స్ సౌజన్య వివాహ రిసెప్షన్‌కు హాజరై వదువరులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మాజీ జెడ్పిటిసి వీరు నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దినేని వెంకటరమణ, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ విభూషణ్ అవార్డు అందుకున్న తాజా మాజీ ఉపసర్పంచ్




**మహేశ్వరం, మార్చి 9 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ( జిసిఎస్ ) వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సేవా పురస్కార భారత్ భూషణ్ అవార్డును అందుకున్న చంద్రధన గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ సమాజంలో పేదలకు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ప్రజాసేవను చాటుకుంటూ ముందుకు వెళుతున్న క్రమంలో ఆయన సేవా కార్యక్రమాలను ప్రజలకు తోడుంటున్న క్రమంలో ఆయనను గుర్తించి ఈ రోజు ఘనంగా మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి చేతుల మీదగా భారత్ విభూషణ్ అవార్డును అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు. ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంటూ తనదైన శైలిలో ప్రజలకు నిరుపేద వర్గాలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా సొల్లు సుధాకర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ కాలేజీ విద్యార్థిపై.. హాస్టల్ వార్డెన్ దాడి

•పోలిస్‌స్టేషన్‌లో తల్లిదండ్రుల ఫిర్యాదు






**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ కాలేజీలో హాస్టల్ విద్యార్థిపై వార్డెన్ దాడి చేశాడు. ఈ సంఘటన అదివారం సాయంత్రం జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన వాహాజుద్దిన్ (17) ఇంటర్మడియట్ ద్వితియ సంవత్సరం చధువుతున్నాడు. పరీక్షల నేపథ్యంలో వాహాజుద్దిన్ హస్టల్ లో ఉండి చదువుతున్నాడు. చదువకుండా నిద్ర పోతున్నాడని అదివారం హాస్టల్ ఫ్లోర్ ఇంచార్జ్‌పై నిఖిల్ అనే వార్డెన్ కొట్టడంతో గాయాలయ్యాయి. తాను రంజాన్ మాసం సంధర్భంగా ఉపవాసం ఉంటూ చదువుతుండగా తనను అకారణంగా కొట్టడాని వాహజుద్దిన్ తల్లిధండ్రులకు పోన్ లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు హాస్టల్ కు వచ్చి ప్రిన్సిపాల్ తో పాటు వార్డెన్ లను నిలదీశారు. అప్పటికే వార్డెన్ ను అక్కడినుంచి పంపించేశారు. అయితే కుటుంబ సభ్యులు నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో వార్డెన్ పై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్థానికంగా ఉన్న ప్రిన్సిపాల్ హన్మంత్ రావు ను వివరణ కోరగా హస్టల్ లో ఎలాంటి ఘటన జరుగలేదని చెప్పడం విశేషం.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

•మహిళా దినోత్సవ వేడుకలలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి09(నినాదం న్యూస్):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా లోకయాన స్థనక్ స్వచ్ఛంద సంస్థ వారు కంటోన్మెంట్ సఖి నిలయంలో వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరయ్యారు. ఈ మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సోదరీమణులు అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెబుతూ ఈ సృష్టికి మూలం మహిళామణులే కేవలం మహిళా దినోత్సవం నాడే కాకుండా ప్రతి నిత్యం మహిళలను గౌరవించుకోవాలి అన్నారు. ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారు.. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. మహిళలు అభివృద్ధి చెందాలంటే విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో వారిని మరింతగా ప్రోత్సహించాలి దీనిని దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను వ్యాపారులు గా తీర్చి దిద్దాలని సంకల్పించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న క్యాంటిన్ లను మహిళా సంఘాలకే కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిస్తుంది. మహిళా సంఘాల ద్వారానే బస్సులను కొనుగోలు చేసి ఆర్ టి సి సంస్థకు అద్దెకు ఇప్పించి దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆయా మహిళా సంఘాలకే వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిన్న మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బస్సులను లాంఛనంగా ప్రారంభించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులను ప్రారంభించి ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యం గా మార్చి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు కూడా మహిళా సంఘాల ద్వారానే సరఫరా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఏర్పాటుకు కూడా మహిళా సోదరీమణులకు శిక్షణ ఇప్పించి వారి చేతనే పరిశ్రమలు ఏర్పాటు చేయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉంది. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహిళా సోదరీమణులు ఎవరైనా పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలనుకుంటే వారికి నేనే స్వంత ఖర్చులతో రవాణా సదుపాయం ఏర్పాటు చేసి ప్రభుత్వ శిక్షణా కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తాను అని చెప్పారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్నాం అన్నారు. ఈ సదవకాశాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వ తోడ్పాటును మహిళా సోదరీమణులు సద్వినియోగం చేసుకుని కోటీశ్వరులు గా ఎదగాలనేది నా ఆకాంక్ష అని ఈ సందర్భంగా 7ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ మహిళా దినోత్సవ వేడుకలలో లోకయానస్థనక్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తులసి, కార్తీక్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరత్, స్థానిక నాయకులు వినోద్,ఉత్తరయ్య, శంకర్, సంతోష్ యాదవ్,షణ్ముగం,విద్దు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం,మార్చి09(నినాదం న్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్బంగా ఈనెల 8వ తారీకు నుండి 11 వ తారీకు వరకు జరుగు జాతర మహోత్సవ కార్యక్రమం మరియు కళ్యాణం సందర్బంగా ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కామేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, కొణిదెల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డెపూడి నారాయణరావు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు పూజారులతో మేళతాళాలతో ఎదురు వెళ్లి శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని, ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం పొందిన, పురాతనమైన దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, స్వామివారి కరుణాకటాక్షాలు వల్ల గ్రామాలు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాకతీయుల కాలంలో ప్రతిష్టించబడిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఎంతో మహిమగల దేవుడని, ప్రతి సంవత్సరం నాలుగు రోజులపాటు జాతర కార్యక్రమం వైభవంగా జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, మద్దినేని రమేష్, ధరావత్ అనురాధ,శీలం పుల్లయ్య, భూక్యా నాగేంద్రబాబు, దిండిగల శబరినాథ్, దొడ్ల వేణు, బత్తుల వీరబాబు, పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు, బత్తుల వీరబాబు బత్తుల ఉపేందర్ దండగల దేవేంద్ర దొడ్ల మల్లేశం బొగ్గారపు వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటేశ్వర్లు జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్) :** మోస్రా భారతీయ విద్యానికేతన్ హై స్కూల్ 1996-97 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అపూర్వంగా జరుపుకున్నారు. చదువులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. శాలువా,పూల దండలు వేసి,మెమెంటో అందజేసి గురువులు,రంగారావు అనసూయ, శివసచరణ్, హరిచర్సన్, వెంకటేష్, సంజీవ్, గోపాల్, నాగభూషణం, సాయిలు, విజేందర్, సరూప,పాదాలకు నమస్కరించారు. నగరంలోని ఓ ఫంక్షనల్ లో ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఎవరు ఎక్కడ,ఏ రంగంలో స్థిరపడ్డారో సమ్మేళనంలో పరిచయం చేసుకున్నారు. ఆనాటి తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ సంతోషంగా గడుపుతారు. పాఠశాల ద్వారా తాము ఇంత మంది కలవడం సంతోషం గా ఉంది అని అన్నారు.అందరు కలిసి భోజనాలు చేశారు. ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దిన భారతీయ విద్యా నికేతన్ హై స్కూల్ రుణం తీర్చుకోలేనిదని విద్యార్థులు అన్నారు. గురువులకు ఎప్పటికీ రుణపడి వుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధైర్య సాహసాలకు ప్రతీక సీఐఎస్ఎఫ్ దళం




### సీఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం సందర్భంగా..

10 మార్చి 1969న "కేంద్రీయ పారిశ్రామిక భద్రత దళం" లేదా "సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)" చట్టం ద్వారా ఏర్పడడంతో ప్రతి ఏట 10 మార్చిన "సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. కేంద్ర ప్రభుత్వ ప్రధాన సంస్థలైన విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, పవర్ ప్లాంట్లు, మెట్రో వర్క్స్, పారిశ్రామిక మౌళిక వనరులు, చమురు రిఫైనరీలు, స్టీల్ల ప్లాంట్లు, తీవ్రవాద అదుపు, సైబర్ భద్రత, అత్యవసర సేవలు, విప్పి భద్రత, ప్రభుత్వ సంస్థలు లాంటి పలు ప్రధాన భద్రతా విధులను నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ సేవలు అనిర్వచనీయం. ప్రారంభంలో 2,800 మంది సిబ్బందితో మొదలైన సిఐఎస్ఎఫ్ నేడు 1,48,371 మందితో అమూల్య భద్రత సేవలను విస్తరిస్తున్నారు. సిఐఎస్ఎఫ్ సిబ్బంది అంకితభావం, ధైర్య సాహసాలు, త్యాగాలను సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం వేదికగా గుర్తించడం జరుగుతుంది.

**56వ సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం-2025..**

ప్రభుత్వరంగ సంస్థలతో పాటు ముఖ్య పరిశ్రమలకు నిరంతరం భద్రతను కల్పిస్తున్న సిబ్బంది నిస్వార్థ సేవలను ప్రస్తుతించడం మన కనీస కర్తవ్యం అని సదా భావించాలి. నేడు నిర్వహిస్తున్న 56వ సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం-2025 ఇతివృత్తంగా "తీర ప్రాంత భద్రత, సుసంపన్న భారతం (సెక్యూరిటీ షోర్స్, ప్రాస్పరస్ ఇండియా)" అనబడే అంశం తీసుకొని ప్రచారం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా గుజరాత్, పశ్చిమ బెంగాల్‌ల నుంచి రెండు జట్లుగా 125 మంది



సైక్లిస్టులు 6,553 కిమీ సైరిల్ ర్యాలీని 07 మార్చి నుంచి 31 మార్చి వరకు నిర్వహించి చివరకు కన్యాకుమారి చేరనున్నారు.

సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం వేదికగా వీరులకు సన్మానాలు, అవార్డుల వితరణలు, పెరేడ్లు, ప్రసంగాలు, కార్యశాలలు, అవగాహన కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇదే వేదికగా యువతను భద్రతా సేవల వైపు ఆకర్షించడంతో పాటు ఆయా రంగాల్లో దాగిన ప్రమాదాలను కూడా అవగాహన చేసుకోవాలని ప్రచారం చేస్తారు. దేశ పౌరులు ఏ బాధ్యతాయుత విధులు నిర్వహించినా వారికి తగిన గుర్తింపుతో పాటు దేశాభివృద్ధి జరుగుతుందని గమనించాలి. సిఐఎస్ఎఫ్ సంస్థ సిబ్బంది సేవలను గుర్తిస్తూ, వారికి మన సంఘీభావాన్ని తెలియజేద్దాం.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## ఎంపీ అర్వింద్ మతిభ్రమించి.. మాట్లాడుతున్నారు

•జిల్లాకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి

•నుడా చైర్మన్ కేశ వేణు




**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్):** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని నుడా చైర్మన్,కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు అన్నారు. జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు ఎంపీ అర్వింద్ ఎన్ని నిధులు,ఎన్ని రైల్వే పనులు తీసుకొచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. అర్వింద్ ఎంపీగా గెలవడమే మిరాకిల్ అని ఎద్దేవా చేశారు. మోడీ హవాలో గెలిచిన ఆయనకు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుద్యున్ రెడ్డిపై విమర్శలు చేసే అర్హత లేదన్నారు. గుత్ప, అలీసాగర్,తెలంగాణ యూనివర్సిటీ,మెడికల్ కళాశాల వంటి ఎన్నో పనులు సుదర్శన్ రెడ్డి చేశారని గుర్తు చేశారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. బైంసా అల్లర్లు ఇక్కడ చూపించి గత ఎన్నికల్లో బీజేపీ 28 సీట్లు గెలిచిందని విమర్శించారు. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని బీఆర్ఎస్,బీజేపీ నాశనం చేశాయని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ విమర్శించారు. ఫ్యాక్టరీని తెరిపిస్తామని మభ్య పెట్టారన్నారు. గతంలో తమ ప్రభుత్వం తాగు??సాగునీటి రంగాల కోసం విశేష కృషి చేసిందన్నారు. నందిపేటలో సెజ్ కోసం 400ఎకరాల భూమి ఇచ్చిందన్నారు. అర్వింద్ ఒక్క ఇండస్ట్రీనైనా తీసుకొచ్చావా..? యువతకు ఒక్క ఉద్యోగమైనా ఇచ్చావా..? అని ప్రశ్నించారు. అహంకారపూరిత వ్యాఖ్యలు సరికావని ఆయన హితవు పలికారు. నియోజకవర్గానికి ఒక్క నాలుగు లేన్ల రోడ్డునైనా తీసుకొచ్చావా అని అన్నారు. అర్వింద్ మాటలు ఆడవాల్లు నీటి కోసం గొడవపడినట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భట్టు వేణురాజ్ తదితరులున్నారు.

## ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ




**ఖమ్మం, మార్చి09(నినాదం న్యూస్):** రంజాన్ పండుగను పరిష్కరించుకొని ముస్లిం సోదరులకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఆదివారం ఖమ్మం ఎన్ఎస్పి క్యాంపు మక్కా మస్జీద్ నందు జనాబ్ ముఫ్తి ఫరూక్ మదాని ఆధ్వర్యంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముస్లిం సోదరీమణులకు రంజాన్ పండగ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణి చేసారు.

## 11 నుంచి సమ్మక్క సారక్క జాతర

•ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కనకరాజు, జోగా రాంబాబు




**ఆళ్లపల్లి, మార్చి 9 (నినాదం న్యూస్):** ఆళ్లపల్లి మండల పరిధిలోని నడిమిగుడెం గ్రామపంచాయతీ సందిబంధం గ్రామంలో ఈనెల 11 నుంచి బొమ్మల వారి ఇలవేల్పు శ్రీ సమ్మక్క సారక్క జాతర ప్రారంభం కానుందని ఆలయ కమిటీ సభ్యులు బొమ్మల కనకరాజు, సత్యం, రామయ్య, వసంతరావు, నాగేశ్వరరావు, శ్రీను, లక్ష్మయ్య, సంజీవరావు, జోగా రాంబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 11న మండ మెలుగుట, 12న దేవుడిని గర్భగుడికి చేర్చుట, 13న గిరిజన సంప్రదాయాలతో వన దేవతలను తీసుకొచ్చి సమ్మక్క సారక్క జాతర నిర్వహిస్తారు. జాతర మహోత్సవం సందర్భంగా ఆళ్లపల్లి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 11న ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు హాజరై ప్రారంభిస్తారని, ప్రథమ బహుమతి 5016 జోగా రాంబాబు ద్వితీయ బహుమతి 3016 పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొజ్జా రవి,తృతీయ బహుమతి 1516 మద్దెల లక్ష్మి నరసమ్మ అంగన్వాడీ టీచర్ తదితరులు క్రీడాకారులకు బహుమతులు అందజేయనున్నారని ఈ జాతర మహోత్సవానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి భక్తులు జాతరకు అధిక సంఖ్యలో వచ్చి దేవుడి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా గంగమ్మ తల్లికి ప్రథమ వార్షికోత్సవం



**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 09(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం శివారు ఆకే రు వాగు ఒడ్డున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయానికి ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు.పురుషోత్తమాయగూడెం ప్రజలు గంపలతో పూజా సామాగ్రి తీసుకువెళ్లి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి అభి గంగమ్మ తల్లికి అలంకరణ చేసి,పూజలు నిర్వహించారు.సోమవారం రోజు గంగమ్మ తల్లి వద్ద జంతుబలులు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, కాంగ్రెస్ నాయకులు మంచు అశోక్, గుండ గాని బాబుగౌడ్, సుందర్ గౌడ్, సుదర్శన్,రాచిలక సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## విప్లవోద్యమాలతోనే భారత ప్రజలకు విముక్తి



**నర్సంపేట, మార్చి 9 (నినాదం న్యూస్ ):** దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విప్లవోద్యమమే సరైన మార్గమని సిపిఐ(ఎం.ఎల్)మాస్ లైన్(ప్రజాపంథా)నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు తెలిపారు.ఆదివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అడ్డూరు రాజు మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో తలెత్తిన అతివాద, మితవాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ ప్రజలందరినీ ప్రజాపంథా మార్గంలో నడిపించిన మహోన్నత విప్లవద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు. 53 ఏళ్ల అజ్ఞాత జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించారని గుర్తు చేశారు. ఏజెన్సీ ఆదివాసి గిరిజన దళిత పేద వర్గాలకు లక్షలాది ఎకరాల పోడు భూములు పంచడంలో క్రియాశీలక పాత్ర పోషించాడని గుర్తు చేశారు. దేశంలోని పాలకవర్గాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని,ప్రజల అవసరాలు, సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. దేశ ప్రజలంతా రాయల సుభాష్ చంద్రబోస్ పోరాటస్ఫూర్తితో దేశానికి ప్రమాదకరంగా మారిన బిజెపి ప్రభుత్వ మతోన్మాద నిరంకుశ ఫాసిస్టు విధానాలను ప్రజలంతా సంఘటితంగా ప్రతిఘటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, జవహర్లాల్, రాజకుమార్, మనోహర చారి, లక్ష్మి, యాకయ్య, వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి



**మంగపేట, మార్చి 09 ( నినాదం న్యూస్ ) :** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ఆదివాసి సేన మండల అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ కోరారు. మండలంలోని చుంచుపల్లిలో ఆదివారం స్థానిక విలేకరులతో పోలెబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీనే నమ్ముకుని, పార్టీని అంటిపెట్టుకుని, పార్టీ బలోపేతంకోసం నిరంతరం కృషి చేస్తున్న పొదెం వీరయ్యకు ఎమ్మెల్యేల కోటలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకోవాలని పోలెబోయిన ఆదినారాయణ కోరారు.


## బీఆర్ఎస్ రేవల్లి మండల అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్):** హైదరాబాద్ లోని కూకట్ పల్లి ఒమినీ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వనపర్తి జిల్లా రేవల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘురామ రావు ను రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులతో నిరంజన్ రెడ్డి మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం హైదరాబాదులో జరిగిన పలు వివాహ వేడుకల్లో నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## మదనాపురంలో కనీస సౌకర్యాలు కల్పించండి

- గతంలో రెండవ బొంబాయిగా ప్రసిద్ధి
- నేడు కనీస సౌకర్యాలకు నోచుకోని దుస్థితి
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లాలోని మదనాపూర్ మండల ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాచాల చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ఆదివారం మదనాపూర్ మండల కేంద్రంలో ప్రారంభమైంది.అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి సంత సాగే స్థలాన్ని, రైల్వే స్టేషన్, ఊకచెట్టు వాగు, మార్కెట్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలిస్తూ మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టామన్నారు. పూర్వం రెండవ బొంబాయిగా ప్రసిద్ధి గాంచిన మదనాపూర్ నేడు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకపోవడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో వచ్చే వర్షాకాలం ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి రైల్వే స్టేషన్లో చాలవరకు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగడం లేదని, ఈవిషయమై ఎన్నో సార్లు రైల్వే అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఏ ప్రయోజనం లేకుండా పోయిందని, ఈవిషయంపై స్థానిక ఎంపీ దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు అధికారులతో మాట్లాడి అన్ని రైళ్లు ఆగేలా కృషి చేయాలన్నారు.మండల కేంద్రంలో ప్రత్యేకంగా సంతకు స్థలం కేటాయించకపోవడంతో రోడ్డుమీదనే అమ్మకాలు సాగిస్తున్నారని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, సంత జరిగే సోమవారం రోజు బస్సులు లోపలికి వచ్చే అవకాశం లేకవడంతో బయట నుంచే వెళుతున్నాయని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని, అప్పటివరకు కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం వాటికి స్వంత భవనాలు నిర్మించకుండా విస్మరించిందని, ప్రజా ప్రభుత్వంలో నైనా వీలైనంత త్వరగా వాటికి స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని, మార్కెట్ యార్డు స్థలం చాలా వరకు కబ్జాకు గురైందని, సరిహద్దుకు వెంటనే కంచె ఏర్పాటు చేసి కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏనుకుంట రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, కాలువ మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని కోరారు. బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూరు గూడూషా, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ స్వప్న యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ రజక, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్,దేవర శివ, పాల్గొన్నారు.

# సమాజ సేవలో వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్

- కులాలకతీతంగా సేవలందిస్తున్న ఏకైక సేవా సంస్థ
- భూపాలపల్లిలో పలు క్లబ్‌ల ప్రారంభోత్సవం, ప్రమాణ స్వీకారం
- వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మార్చి 09 (నినాదం న్యూస్):** సామాజిక సేవలో తమవంతు బాగస్వామ్యం ఉండాలనే గొప్ప ఆలోచనతో వాసవీ క్లబ్స్ ఇంటర్నేషన్ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటోందని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్ అన్నారు. కులమతాలకు అతీతంగా ఆర్యవైశ్యులు ఒక్కటిగా ఏర్పడి సేవలు అందిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వాసవి క్లబ్ భూపాలపల్లి, కామాక్షి వనిత క్లబ్ ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన కామాక్షి వనిత క్లబ్ బ్యానర్ ను జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. రెండు క్లబ్బుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, క్లబ్ సభ్యులతో జిల్లా గవర్నర్ ఇళ్ళందుల కిషోర్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. వాసవి క్లబ్ భూపాలపల్లి అధ్యక్షులుగా పాలవరపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా యాంశాని శ్రీనివాస్, కోశాధికారిగా నరేంద్రుల దామోదర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని జిల్లా గవర్నర్ ఇళ్లందుల కిషోర్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే నూతనంగా ఏర్పాటైన కామాక్షి వనిత క్లబ్ భూపాలపల్లి అధ్యక్షురాలిగా కొత్తూరి మాలతి, ప్రధాన కార్యదర్శిగా యాంసాని రేణుక, కోశాధికారిగా రేపాల మాధురిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారితో జిల్లా గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా గవర్నర్ ఇళ్ళంధుల కిషోర్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన క్లబ్బుల కార్యవర్గం విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతూ,సమాజ సేవలో ముందుంటూ, జిల్లాలో ముందంజలో ఉండాలని సూచించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సూచించిన అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తూ, పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరాడు.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయుటలో వాసవి క్లబ్ లుముందుంటాయని, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు,నోట్ బుక్కులు, స్టడి మెటీరియల్ పంపిణీ,బీదలకు కుట్టు మిషన్ లు,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు సిరూప అనిల్,అయితు రమేష్ లు మాట్లాడుతూ వాసవి క్లబ్ లు చేసే సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య మహా సభ నుండి కూడా మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు సిరుప అనిల్, అయిత రమేష్,భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు నరేంద్రుల ధనలక్ష్మి, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్, జిల్లా గవర్నర్ ఇళ్ళంధుల కిషోర్ కుమార్, జిల్లా సెక్రటరీ లు జైన అర్చన పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మార్చి 9(నినాదం న్యూస్):** నర్సంపేట పట్టణానికి చెందిన 19వ వార్డు సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర్య సమరయోధులు కీర్తిశేషులు కీసరి ముత్తయ్య సతీమణి కీసరి ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంకీస మదన్ కుమార్(బబ్బి )గౌడ్ అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మరణించిన విషయం తెలిసిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాదవరెడ్డి మదనకుమార్గౌడ్ ,ముత్తమ్మ స్వగృహానికి వెళ్లి కుమారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీసరి నరేందర్, కీసరి వెంకటేశ్వర్లును ఆదివారం పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, పేరం బాబురావు, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూరషోత్తం సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, రామగోని శ్రీనివాస్, కొయ్యడి సంపత్, గీరగాని రమేష్, కొప్పు అశోక్, ధోని చేరాలు, కొండి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నర్సంపేట, మార్చి 9(నినాదం న్యూస్):** ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ 303 వరంగల్ ఎలక్ట్ గవర్నర్ %ఢ% నర్సంపేట వాకర్స్ ఆధ్వర్యంలో స్టేడియంలో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా వివిధ రంగాలలో గుర్తింపు పొందిన ఉత్తమ మహిళామణులకు సన్మానం చేయడం జరిగింది.అసోసియేషన్ అధ్యక్షులు డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎంతో కష్టపడి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ, మహిళలను చైతన్య పరుస్తూ అంగన్ వాడి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఉన్నటువంటి నల్ల భారతి, చిన్నప్పటినుండే పాలు పెరుగు అమ్ముతు గ్రామీణ ప్రాంతంలో నుండి ఎంతో కష్టపడి రాజకీయ రంగంలో రాణిస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,వైద్యరంగంలో తన వంతు సేవలందిస్తూ స్టేడియంలోని క్రీడాకారులకు ఎల్లప్పుడూ ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఏఎన్ఎం రజిత, స్టేడియంలో ప్రతిరోజు వాకింగ్ చేస్తూ 120 కేజీల బరువు నుండి ఎంతో పట్టుదల కృషితో ప్రతిరోజు వాకింగ్ చేస్తే 60కేజీల ఇలా బరువు తగ్గిన ఆయేషలను ఘనంగా సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆడెపు సదానందం, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సంకినేని కృష్ణ, ప్రధానోపాధ్యాయులు కాంతారావు , నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు , అహ్మద్ పాష , నల్ల రాజశేఖర్ రెడ్డి, సంతోష్, శ్రీధర్ , నల్ల వీర ప్రతాప్,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భక్త జనంతో కిక్కిరిసిన ఆలయాలు




**మంగపేట, మార్చి 09 ( నినాదం న్యూస్ ) :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయం, వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనర్సాపురంలోని శ్రీనాగులమ్మ ఆలయానికి, కోమటిపల్లి సమీపంలోని ముక్కుడు పోశమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హేమాచలానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేసిన లక్ష్మీనృసింహ స్వామి నామస్మరణతో హేమాచల క్షేత్రం మారు మ్రోగిపోయింది. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు ఆలయ సమీపంలోని దైత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖరశర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, ఈశ్వరచంద్ శర్మ తదితరులు పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి మహిమలను వివరించారు. ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన సత్రంలో భక్తులు భోజనాలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, శివరాజు శేషు, జి.గణేష్. ఎస్.నవీన్, ఇ.నాగార్జున్. జి.మహేష్, అజయ్, పుల్లయ్య, నరేష్, రమేష్, నర్సింగరావు తదితరులు తగిన ఏర్పాట్లను చేశారు. రాజుపేట శివారు లక్ష్మీనర్సాపురంలోని శ్రీ నాగులమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బాడిశ వారి ఇలవేల్పు అయిన నాగులమ్మ ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మేనేజింగ్ ట్రస్టీ, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ (దేవర బాల ), ఆలయ పూజారి బాడిశ నాగరమేష్, బాడిశ నవీన్ ల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.

## వీడిన మైనర్ బాలిక కిడ్నాప్ కేసు

- ఇద్దరు వ్యక్తుల అరెస్ట్... కారు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీఐ నాగార్జున రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** ఆరు గంటల్లోనే మైనర్ బాలిక కిడ్నాప్ కేసును చేధించినట్లు కాటారం సీఐ నాగార్జునరావు తెలిపారు. ఈ నెల 8న కాటారం నుంచి ఓ మైనర్ బాలికను కారులో ఇద్దరు వ్యక్తులు అపహరించుకుపోయారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరు గంటల్లోనే కిడ్నాప్ చేసిన వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇద్దరు వ్యక్తులు మైనర్ బాలికను కారులో కిడ్నాప్ చేశారనే ఫిర్యాదుపై కేసు నమోదు చేసి ఎస్ఐ అబినవ్ ఆధ్వర్యంలో రెండు టీంలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా కారును గుర్తించి హైవేలపై ఉన్న పోలీస్ స్టేషన్‌లను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తొర్రూరు పోలీసుల సహాయంతో కారును పట్టుకోగా మైనర్ బాలికతో పాటు ఇద్దరు వ్యక్తులు ఉన్నారని, వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసినట్లు తెలిపారు. అందులో సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం మల్కాపురం గ్రామానికి చెందిన పొల్ల వేణు, నూతకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన పొన్న దిశాంత్‌గా తెలిపారు. అయితే సదరు మైనర్ బాలిక ఇన్‌స్టాగ్రాం ద్వారా వేణుకు పరిచయం అయిందని, బాలికను పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి కిడ్నాప్‌కు ఉపయోగించిన కారు, సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. మైనర్ బాలికల విషయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే వారిపై నిర్భయ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట రిత్యా కఠిన చర్యలు తప్పవన్నారు.గంటల వ్యవధిలో కేసుని ఛేదించిన సీఐ నాగార్జునరావు, ఎస్ఐ అభినవ్ , ఐటీ కోర్ పిసి వేణు, సైబర్ వింగ్ పిసి స్వామిగౌడ్‌ను అభినందించారు.

## పల్సర్ బైక్ చోరీ

- పట్టణాలను వదిలి.... పల్లెలలో దొంగల హల్చల్
- వాహనదారుడు మాజీ సర్పంచ్ రాంలాల్ నాయక్




**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 09(నినాదం న్యూస్):** ద్విచక్ర వాహనం దొంగలింపబడిన ఘటన మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని లింగ్య తండా (బి ) గ్రామ పంచాయతీ లో చోటుచేసుకుంది.. వాహనదారుడు మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం రోజు లాగానే ఆరు బయట ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి తెల్లవారు లేసి చూసే సరికి పల్సర్ బైక్ దొంగతనానికి గురైందన్నారు..కురవి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు... సులువైన మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఆశతో కొందరు పట్టణాలను విడిచి పల్లెలలో దొంగతనానికి పాల్పడుతున్నారన్నారు.పల్సర్ బైక్ ఆచూకీ ఎవరికైనా కనబడితే 8978851194 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాల్సిందిగా కోరారు..

## నిధులు కేటాయించిన మంత్రికి కృతజ్ఞతలు



**మల్హర్, మార్చి 09, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి మాజీ ఉప సర్పంచ్ గడ్డం లక్ష్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని చిన్న తుండ్ల నుండి పెద్దతుండ్ల బీటీ రెన్యువల్ కు రూ.102 లక్షలు, నాచారం నుండి తాడువాయి వరకు రెన్యువల్ కు రూ.65 లక్షలు మరియు సి ఆర్ ఆర్ గ్రాంట్ ఎస్సీ కాంపౌండ్ వివిధ గ్రామాల్లో రూ.72 లక్షలు సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పల్లెల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన బాలికల వసతి గృహానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మార్చి 9(నినాదం న్యూస్):** నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహ ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాట్లాడుతూ గిరిజన బాలికల వసతి కోసం 1.57 కోటి యాభై ఏడు లక్షల రూపాయలతో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవడానికి అన్ని సౌకర్యాలతో కూడిన అదునాతన భవనం నిర్మించబోతున్నామన్నారు.విద్యార్థినుల చదువు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వారి విద్యాభివృద్ధికి తొడ్పడతానన్నారు.బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని పేర్కొన్నారు.పాఠశాల వంటశాల, భోజనశాల,పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.కోతుల బెడద లేకుండా ఉండటానికి హాస్టల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే దొంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టీపీసీసీ మెంబెర్ పెండెం రామానంద్,చింతల సాంబరెడ్డి, మంద యాకయ్య గౌడ్, కొల్లూరి మధుకర్,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

## •మరో ఇద్దరికి గాయాలు



**అల్వాల్, మార్చి 9 (నినాదం న్యూస్):** హైదరాబాద్ విజయవాడ హైవేపై తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలను బట్టి నార్కెట్పల్లి లింగోటం వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో మేడ్చల్ జిల్లా అల్వాల్ కు చెందిన సాయి గౌడ్, లోతుకుంటకు చెందిన సాయి సందీప్ గౌడ్, అక్కడికక్కడే మృతి చెందినట్లు విశ్వస్నయ సమాచారం పొగ మంచు కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఇంకను ఇద్దరు గాయాలతో కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అల్వాల్ లోతుకుంట మృతుల కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయారు

# యోగా సెంటర్ ప్రారంభించిన ఎంపీ



**అల్వాల్, మార్చి 9 (నినాదం న్యూస్):** ఓల్డ్ ఆల్వాల్ ఐటెన్షన్ రోడ్డు అల్వాల్ హిల్స్ మెన్ రోడ్డులో సోల్ ఫ్యూల్ యోగ . వెల్నెస్ సెంటర్ ప్రారంభోత్సవం చేసిన ఎంపీ ఈటెల రాజేందర్. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మరియు స్థానిక నాయకులు ఆయన మాట్లాడుతూ యోగ వలన మానసిక స్పష్టత ప్రశాంతత ఏర్పడుతుందని దీర్ఘకాలిక ఒత్తిడి లను తగ్గిస్తుంది యోగబ్యాసం వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యం వంతులుగా మారొచ్చునని అయినా ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. వివిధ రకాల యోగబ్యాసం వ ల్ల వివిధ రకాల ఒత్తిడి లను అధిగమించవచ్చని యోగా చార్య కే మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ యోగచార్యులు పూర్ణ సాయి విజయ్ కుమార్ ల తో పాటు వీరేశం, ఆనంద్ ,కుటుంబ సభ్యులు నాయకులు మేడ్చల్ అర్బన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, మాణిక్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభం



**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి కృష్ణజ కాలనీలో సీసీ రోడ్ లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెలలో కలిసి సమస్యను వివరించారు. కృష్ణజ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై కొలను హనుమంత రెడ్డి స్పందించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి నిధుల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి రూ 25 లక్షలు మంజూరు చేయించి సిసి రోడ్ల పనులు ప్రారంభానికి కొలను రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలని కాలనీ వారు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు . కాలనీవాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె జనార్దన్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, జీవన్ రెడ్డి, జై సింహ రెడ్డి, నాగేశ్వర్ రావు, విజయ్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మారుతినగర్ శివాజీ పార్క్లో..

# పవర్ బోర్ పనులు ప్రారంభం



**అల్వాల్, మార్చి 9 (నినాదం న్యూస్):** మారుతి నగర్ శివాజీ పార్క్ లో దాదాపు 5 లక్షల రూపాయల వ్యయం తో పవర్ బోర్ పనులను ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ శ్రావణ్, మారుతి నగర్ కమ్యూనిటీ హాల్ లోని బోరును రిపేర్ చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ పార్క్ అభివృద్ధికి సహకరించాలని కాలనీ వాసులకు, అధికారులకు శ్రవణ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ సంఘ సభ్యులు పంజాల హరినాథ్ గౌడ్, ఆనంద్, అనిల్, జై కృష్ణ, శంకర్, బాలకృష్ణ, మహేందర్, కోటి,సాయి,రాజు, వెంకటేష్ మరియు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



**మహేశ్వరం, మార్చి 9 (నినాదం న్యూస్):** రంజాన్ మాసం సంద ర్భంగా చంద్రయాన్ గుట్ట హుడా కాలనీలోని హిందూ, ముస్లిం నిరుపేదలకు 150 కిలోల రేషన్, నిత్యావసర సరుకులతో పాటు నగదును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా అల్ ఖురేషి వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ అదిల్ ఖురేషి, అధ్యక్షులు అబ్దుల్ ఎల ఖురేషిలు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని అందరూ కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. తమవంతుగా షహీన్ నగర్, వాడి ఎముస్తఫా కాలనీలో నిత్యావసర సరుకులతో పాటు నగదును అందజేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఖలుద్, ఆల్ ఖురేషి, వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు..

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్







## •బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్):**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ తెలుగుతల్లి నగర్లో కౌండిన్య మహాముని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" విగ్రహావిష్కరణ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ తో పాటుగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న అణిచివేత, దురాగతాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. అంతకముందు స్థానికంగా గల రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ముఖ్య అతిథులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ అభినవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, ములుగు మాజీ ఎంపీపీ అంజన్ గౌడ్, సీఐ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వారాల వినోద్, వెంకటయ్య, తారా సింగ్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, రాజ్ కుమార్, డివిజన్ గౌడ సంఘం ప్రెసిడెంట్ కొత్త గౌడ సతీష్ కుమార్, కౌండిన్య మహాముని గౌడ సంఘం అధ్యక్షులు ఎంఎస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జిత్తుల బాలక్రిష్ణ గౌడ్, కోశాధికారి సూరగాని వెంకట్ సుబ్బారావు గౌడ్, సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడి జయించడానికి యోగ దోహదం





## •ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల132 డివిజన్ అంగడిపేట లోని అల్వాల్ హిల్స్ వద్ద శివశక్తి ధ్యానయోగ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "సోల్ ఫ్యూయల్" యోగ మెడిటేషన్ కేంద్రంలో ను బిఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధ్యానశక్తి ద్వారానే మానసిక ఒత్తిడిని జయించడంతోపాటు మనలో ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, యోగా గురువు మల్లేష్, యోగా జడ్జి పూర్ణ, ఇంటర్నేషనల్ యోగ మాస్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి కళ్యాణం



**అల్వాల్, మార్చి 9( నినాదం న్యూస్):** మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ఆలయంలో ప్రతి నెల రెండో ఆదివారం శ్రీ, భూ సమేత వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా నేటి రెండో ఆదివారం శ్రీవారి కళ్యాణం ను ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు, అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కళ్యాణం లో పాల్గొన్న జంటలకి స్వామివారి శేష వస్త్రంను ప్రసాదంగా అందించామని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ వారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా..

## •ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
## •కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సత్కారం



**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం125 డివిజన్ కమలమ్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ శాసనసభ విప్ కెపి.వివేకానంద్ సన్మాన సభ" నిర్వ హించి ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కావాల్సిన ఓర్పు, నేర్పు కలిగిన గొప్ప నేతగా ఎమ్మెల్యే వివేకానంద ను అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానము నెరవేర్చడమే కాదు, నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని అన్నారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, చేసిన అభివృద్ధిని చూసి మూడవసారి భారీ మెజార్టీతో నన్ను గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కమలమ్మ నగర్ అధ్యక్షులు రమణారెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు కోటేశ్వరరావు, సింహాచలం, ప్రసాద్ రావు, గంగిరెడ్డి, నాగిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బోయిని మహేష్, సుంకరి చందు, తారా సింగ్, శివ నాయక్, ప్రవీణ్ చారి, ఆసిఫ్, ఎండీ మోసిన్, ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, మహిళా నాయకురాలు దుర్గ, పార్వతి,ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.







# పూర్వ విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలి

## •డల్లాస్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి09 (నినాదం న్యూస్):** మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అమెరికాలోని డల్లాస్లో పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించింది మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి09,(నినాదం న్యూస్): దేశంలోనే ప్రముఖ విద్యా సంస్థ అయిన హైదరాబాద్ మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, యుఎస్ఏ లోని డల్లాస్లో తన పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం యుఎస్ అంతటా ఉన్న పూర్వ విద్యార్థులను ఒకచోట చేర్చింది, వారి అనుభవాలను కళాశాల తో ఆన్న అనుబంధాన్ని గుర్తుచేసుకోవడానికి ఒక వేదికను అందించింది. విభిన్న నేపథ్యాలు వృత్తుల నుండి పాల్గొన్న వారితో. జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశానికి అఖండ స్పందన లభించింది. పూర్వ విద్యార్థులు తమ వృత్తిపరమైన ప్రయాణాలు, విజయాలు, నేర్చుకున్న పాఠాలను పంచుకున్నందున ఈ సమావేశం ఉల్లాసమైన సంభాషణలతో గుర్తించ బడింది. ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపక కార్యదర్శి మల్కాజిగిరి నియోజకవర్గం ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి సభలో ప్రసం గించారు, బలమైన పూర్వ విద్యార్థుల నెట్వర్క్ను పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను తెలిపారు. మా పూర్వ విద్యార్థుల విజయాల పట్ల మేము గర్విస్తున్నాం అన్నారు. వారితో కనెక్ట్ అవ్వడానికి, వారి అనుభవాలు పంచు కోవడానికి అభివృద్ధి చెందడానికి ఒక వేదికను అందించడానికి ప్రయత్నిస్తాం అని రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రతి వ్యక్తి మన సమాజానికి సేవ చేయాలని ఆలోచించాలి అని తాను స్వయంగా సమాజ సేవలో భాగంగా హైదరాబాద్లోని దుండిగల్లో అరుంధతి ఆసుపత్రిని స్థాపించడం ద్వారా నాణ్యత గల ఉచిత వైద్య సేవలను అందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యార్థులు గ్రాడ్యుయేట్లతో తిరిగి కనెక్ట్ అవ్వడానికి వీలు కల్పిస్తుంది. మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ శక్తివంతమైన పూర్వ విద్యార్థుల ద్వారా సమాజాన్ని పెంపొందించడానికి, తన పూర్వ విద్యార్థులను ప్రోత్సహించడానికి వారి గ్రాడ్యుయేట్ల విజయాలను జరుపుకోవడానికి కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. ఎంఎల్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కోశాధికారి మర్రి మమత రెడ్డి , ఎంఎల్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ అనుశ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శుభకార్యాలకు హాజరైన సొంటిరెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో జరిగిన శుభకార్యాలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి హాజరై శుభాకాంక్షలు ఆశిస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, మరలింగ, పవన్ , మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## సిపిఐ జయంతి ఉత్సవాలను..

# విజయవంతం చేయాలి



**మహేశ్వరం, మార్చి 9 (నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తుక్కుగూడలో మార్చి 11న నిర్వహించే జిల్లా స్థాయి సెమినార్ విజయవంతం చెయ్యాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. తుక్కుగూడ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు పానగంటి పర్వతాలు మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి బి దత్తు నాయక్ లతో కలిసి ఆదివారం నాడు ఒక ప్రకటనలో విడుదల చేశారు సిపిఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కమ్యూనిస్టు పార్టీ చారిత్రక నేపథ్యాన్ని పోరాటాల చరిత్రను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించడానికి మార్చి 11న జరిగే సెమినార్ లో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తుక్కుగూడ పట్టణంలో మార్చి 11వ తేదీన సెమినారు నిర్వహిస్తామని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హర గోపాల్, పాశం యాదగిరి హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్ లో వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నరసింహ సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కందుకూరు మండల కార్యదర్శి కే రాజు యువజన సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మణాచారి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పేదింటి వివాహానికి..

# ఆర్థిక సాయం



**మహేశ్వరం, మార్చి 9 (నినాదం న్యూస్):** పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం పరంపర కొనసాగుతూనే ఉంది. ట్రస్ట్ చైర్మెన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదిగా పేదింటి వివాహానికి 21000 వేయి నగదు ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కోషిక లక్ష్మమ్మ జగన్ దంపతుల కూతురు రోజా వివాహానికి 21000 నగదు తో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను కానుకగా అందించారు. రోజా వివాహానికి కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ డైరెక్టర్ లయాక్ అలీ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయకులు సిహెచ్ మహేష్ యాదయ్య జంగయ్య శ్రీను రాజు వెంకటేష్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆదివారం ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణురాలు (యూరాలజిస్ట్) డాక్టర్ గీతాంజలి నరేష్ చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 13 కిడ్నీ డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రానున్న వేసవిలో అందరూ ఎండలలో ఎక్కువగా తిరగడం వలన శరీరం డీహైడ్రట్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కాబట్టి పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ వేసవిలో శీతల పానీయాలు కాకుండా కొబ్బరినీళ్లు నిమ్మరసం లాంటివి సేవించాలని అన్నారు. అనంతరం మేనేజ్మెంట్ ఎల్క దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క ఉచిత మెగా శిబిరంలో ఉచిత కన్సల్టెన్సీ తో పాటు కిడ్నీలను, కిడ్నీలో రాళ్లను పరీక్షించే స్కానింగ్, సిరం క్రియాటిన్ (కిడ్నీ యొక్క పనితీరు పరీక్షించే పరీక్ష), మూత్ర పరీక్ష తో పాటు పలు ఉచిత సేవలు కల్పించినట్లు తెలిపారు.


## ఉత్తమ కూచిపూడి డాన్సర్ అవార్డు అందుకున్న అనుపమ




**హైదరాబాద్ మార్చి9 (నినాదం న్యూస్ ) :**
జోగిపేట పట్టణంకు చెందిన చిన్నారి చాపల అనుపమకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విసన్ నేషనల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారి ద్వారా హైదరాబాదు నగరంలోని రవీంద్ర భారతిలో అనుపమకు ఉత్తమ కూచిపూడి అవార్డును అందజేశారు. హైద్రాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లో శ్రీ దైవజ్ఞ శర్మ అనుపమకు ఉత్తమ కూచిపూడి నృత్య అవార్డు అందజేసారు.అనుపమ సంగారెడ్డి పట్టణంకు చెందిన నాట్య గురువు గీత యజ్ఞశ్రీ వద్ద కూచిపూడి నృత్య శిక్షణ పొందుతున్నది. జోగిపేట పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ పూర్వ విద్యార్థిని అనుపమను ఆ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వరరావుతో పాటు అతిధులు పలువురు అభినందించారు.

## మొబైల్ ఫోన్‌తో పరారైన వ్యక్తిపై కేసు నమోదు

- ఆన్లైన్ గేమ్ కోసం 1లక్ష40వేలు ట్రాన్స్ఫర్
- పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, మార్చి 9 ( నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని ప్యారడైజ్ బిర్యాని సెంటర్ యజమాని ఆబాది జమ్మికుంట కు చెందిన మిర్జాన్ ఇమ్రాన్ బేగ్ కి చెందిన మొబైల్ ఫోన్ ని ఓ వ్యక్తి ఫోన్ మాట్లాడుతానని చెప్పి పట్టుకొని పరారైండని ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.. బాధితుడు మిర్జాన్ ఇమ్రాన్ బేగ్, పట్టణ సిఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ప్యారడైజ్ బిర్యాని సెంటర్ రోజులాగే కార్యకలాపాలు నిర్వహిస్తున్న క్రమంలో తన బిర్యాని సెంటర్ కి అప్పుడప్పుడు వచ్చి తనతో మాట్లాడే జమ్మికుంట పట్టణానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ భాష 35 సంవత్సరాల వ్యక్తి ఇంట్లో వారితో ఫోన్ చేసుకొని మాట్లాడాలని చెప్పి తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్ తీసుకొని పక్కకు వెళ్లి మాట్లాడినట్టుగా నటించి అక్కడి నుండి పరారయ్యాడని ఆ తర్వాత తన ఫోన్ లో ఆన్లైన్ గేమ్ ఆడుతూ తన బ్యాంక్ అకౌంట్ నుండి 1లక్ష 40వేలు ఆన్ లైన్ గేమ్ కోసం ట్రాన్స్ఫర్ చేశాడని మిర్జాన్ ఇమ్రాన్ బేగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహమ్మద్ ఇమ్రాన్ భాష పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.

**పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : పట్టణ సిఐ వరగంటి రవి**
ప్రస్తుత పరిస్థితుల్లో మొబైళ్లను పెద్దల కంటే పిల్లలే ఎక్కువగా వాడేస్తున్నారని, వాటి ఫీచర్లు తల్లిదండ్రుల కంటే పిల్లలకే ఎక్కువగా తెలుస్తున్నాయని దీన్ని ఆసరాగా చేసుకొని పిల్లలు ఆన్లైన్ గేమ్ అలవాటు పడి తల్లిదండ్రులకు తెలవకుండా బ్యాంక్ అకౌంట్ లోని డబ్బులను ఖాళీ చేస్తున్నారని అన్నారు.. తమ పిల్లలపై ప్రత్యేక దృష్టిని పెట్టి విద్యార్థులను చెడు అలవాట్లకు మల్లకుండా, చిన్నారులు ఫోన్లలో ఆటలకు బానిసలుగా మారేందుకు కారణమై.. మానసికంగా విపరీతస్థితికి దారితీస్తోంది. ఎదిగే వయసులో ఈ పరిణామాలు మెదడు పై పడి ఎదుగల తగ్గి మానసికంగా ప్రభావాన్ని చూపుతున్నాయని అలాంటి పరిణామాలు ఎదుర్కోకుండా చూసుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు..

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం..




**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్) :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలను అందిస్తున్న మహిళలను ప్రత్యేకంగా ఆహ్వానించి వారిని సన్మానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను గుర్తించి వారికి చిరు సత్కారం చేసి బహుమతులు ప్రధానం చేసినట్లు వారు తెలిపారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమని నేడు మగవారితో పోటీపడుతూ మహిళలు కూడా ఉన్నత స్థాయికి ఎదగడం ఆనందించదగ్గ విషయమని వారు అన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గతంలో కూడా విస్తృత సేవలు అందించామని రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవిస్తూ వారి ఎదుగుదలకు సహాయ సహకారాలు అందించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి రేణిగుంట రాజు ఆవోపా అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్ వాసవి క్లబ్ జిల్లా నాయకులు వ్యాసాని రమేష్ గంప సురేందర్ రావికంటి మధుబాబు గందె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్‌లో
# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

- ముఖ్య అతిథిగా సినీ నటి, బిగ్ బాస్ 5 కంటెస్టెంట్ లహరి షారి



**కరీంనగర్, మర్చి 9(నినాదం న్యూస్):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక రెనే హాస్పిటల్ కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిగ్ బాస్ 5 కంటెస్టెంట్ సినీనటి ఎంటర్ప్యూనర్, సోషల్ యాక్టివిస్ట్, శ్రీమతి లహరి షారి గారు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యల పట్ల సరైన అవగాహన కలిగి ఉండి దృఢమైన ఆలోచన విధానంతో వాటిని ఎదుర్కోవాలని జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను సానుకూల దృక్పథంతో పరిష్కరించే దిశగా ప్రతి మహిళ ఆలోచన చేయాలని ప్రతి చిన్న విషయానికి కృంగిపోకుండా నేను మహిళను నాతో ఏమీ కాదు అన్న ఆత్మ న్యూనతా భావాన్ని విడిచిపెట్టి మహిళా అంటే పురుషుని కంటే ఎందులోనూ తక్కువ కాదు అన్న ధైర్యంతో ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో రజనీ సంతాన సాఫల్య కేంద్రం చైర్మన్ మరియు రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన డా.బంగారి రజిని ప్రియదర్శిని గారు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని ఆరోగ్యపరంగా కూడా స్త్రీలు పురుషుల కంటే ఎంతో మెరుగని కాబట్టి వారు ఎదుర్కొనే సమస్యలకు దీటుగా సమాధానం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి గారు మాట్లాడుతూ మా సంస్థలో పనిచేసే ఉద్యోగుల్లో సింహభాగం మహిళలే ఉన్నారని వైద్య రంగంలో రోగుల సేవలో స్త్రీల పాత్ర ఎంతో ప్రత్యేకమని వారు అన్నారు. ఈరోజు వైద్యరంగంలో వైద్య విద్యార్థుల్లో చాలావరకు స్త్రీలే ముందున్నారని వారు అన్నారు. వైద్యరంగం అంటేనే నర్సింగ్ అని నర్సింగ్ విభాగం అనేది మహిళలు లేకుండా ఊహించడం అనేది అసాధ్యమని వారు అన్నారు రోగుల సేవలలో స్త్రీల పాత్ర తల్లి లాంటిదని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్లో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ మహిళ దినోత్సవం లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర చారి, డీన్ మరియు సీనియర్ అనస్థీషియా వైద్య నిపుణులు డాక్టర్ మునిష్, డా. కృష్ణారెడ్డి డా.లతీష్ రెడ్డి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ దినకర్ తాటిమట్ల, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, బయో మెడికల్ ఇంజనీర్ రతన్, హాస్పిటల్ మేనేజర్ ప్రఫుల్, నర్సింగ్ సూపరింటెండెంట్ సంప్రీతి, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

### కండక్టర్ రవీందర్‌కు
## జాతీయస్థాయి ఉత్తమ సేవా పురస్కారం



**జమ్మికుంట, మార్చు 9 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ పట్టణానికి చెందిన సామాజికవేత్త, టి జి ఎస్ ఆర్ టి సి, అరుకాల రవీందర్ కండక్టర్ గా పనిచేస్తున్న రవీందర్ సామాజిక సేవలను గుర్తించి.. వీరిని మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ పక్షాన జాతీయస్థాయి ఉత్తమ సేవ పురస్కారానికి ఎంపిక చేసి... ఈ యొక్క పురస్కారాన్ని తన పదవి విరమణ సందర్భమును పురస్కరించుకొని ఆదివారం రాంపూర్ లోని న్యూ శ్రీనగర్ కాలనీ టు తన నివాస ఆవరణ పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా ఈ ఒక్క పురస్కారాన్ని సామాజికవేత్త అరుకాల రవీందర్ వారి ధర్మపత్ని కవిత కు పట్టు శాలువా కప్పి, బొకేను జ్ఞాపికను అందజేసి, జాతీయస్థాయి ఉత్తమ సేవ పురస్కారంతో ఆ సంస్థ వ్యవస్థాపకులు ప్రజాకవి రచయిత తత్వవేత్త బ్రహ్మశ్రీ ఆధ్యాత్మిక గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ ఘనంగా సత్కరించారు... ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ... సామాజికవేత్తగా తన వంతు సహాయాన్ని ఎందరికో అందజేశారు. అన్యాయాన్ని సహించక, ధైర్య సాహసాలతో అవినీతిని ఎదిరించే దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకు సాగుతూ, నీతి నిజాయితీగా బ్రతికే ఒక వ్యక్తిగా శక్తిగా తన పాత్రను పోషించడం గర్వించదగ్గ విషయం అన్నారు.. వృత్తిపరంగా ఆర్టీసీ కండక్టర్గా ఎన్నో సేవలు అందించి వారి పాత్రను పరిపూర్ణంగా పోషించి అందరితో కలిసి మెలిసి ఉండటమే తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న రవీందర్ సేవలు ఆదర్శప్రాయం అన్నారు.. వృత్తి ప్రవృత్తిలో తన వంతు పాత్రను సమర్ధవంతంగా, సంపూర్ణంగా ప్రదర్శించి తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ విధంగా నిస్వార్థభావంతో ప్రతి ఒక్కరూ సేవా బావ నిలవరుచుకొని మంచి మనిషిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవుల పరిరక్షణ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గుండా శ్రీపాల్ గౌడ్, సభ్యులు దేశబోయిన రవీందర్, సురేందర్ శంకర్ కోటి భూమయ్య విశ్రాంత ఉద్యోగస్తులు విద్యావేత్తలు పలువురు ఆర్టీసీ ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థికి దక్కిన అరుదైన గౌరవం

- ఎయిమ్స్ ఒలంపియాడ్‌లో స్టేట్ 5వ ర్యాంక్ సాధించిన నిహ తన్నజ్
- అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ సునీల్‌కుమార్




**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్) :**
రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ వారు నిర్వహించిన వివిధ ప్రామాణిక పరీక్షల్లో పోటీపడి జమ్మికుంట సెయింట్ జోసెఫ్ స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని నిహా తన్నజ్ స్టేట్ 5వ ర్యాంక్ సాధించింది. ఇదే స్కూల్ కు చెందిన 7వ తరగతి విద్యార్థిని కే. విశ్వశ్రీ జోనల్ లెవల్ లో 9వ ర్యాంక్ సాధించింది. ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ ఫైనల్ విన్నర్లుగా నిలిచిన వీరికి ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఘనంగా సన్మానం చేసి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కడియాల ప్రభాకర్ రావు, గుడ్ షెఫర్డ్ యూనిక్ చిల్డ్రన్ కేర్ వ్యవస్థాపకులు ఎండి ఖలీముల్లాఖాన్ పాల్గొని విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే తరంలో డాక్టర్లుగా , ఇంజనీర్లుగా సేవనందించే మీరు ఉన్నత విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ ఇష్టపడి చదవాలని మీకు, మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా సెయింట్ జో స్కూల్ కరస్పాండెంట్ వై.సునీల్, ప్రిన్సిపల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వీరికి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రామకోటి నామ లిఖిత యజ్ఞం



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్):**
శ్రీ నీలకంఠ భజన మండలి కరీంనగర్ గణేష్ నగర్ వారి ఆధ్వర్యంలో శ్రీరామకోటి నామాలికత యజ్ఞం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో అపర అయోధ్యగా పేరుగాంచిన సీతారామచంద్రస్వామి ఆలయంలో కరీంనగర్ గణేష్ నగర్ కు చెందిన శ్రీ నీలకంఠ భజన మండలి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు శ్రీరామ కోటి నామాలికిత యజ్ఞం మహోత్సవం అంగరంగ వైభవ నిర్వహించారు. కరీంనగర్ పట్టణనికి గర్రెపల్లి రమాదేవి ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ నీలకంఠ భజన మండలి ప్రథమ వార్షికోత్సవం 2024 పురస్కరించుకొని శ్రీరామ కోటి నామా లిఖిత 211 పుస్తకాలను ముద్రించి రాయడం పూర్తి చేసుకొని సంతోషిస్తున్నామని రామకోటి రాసిన పుస్తకాలను అపర భద్రాద్రిగా కొలువుతీరిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయంలో సమర్పించి శ్రీ సీతారామచంద్రస్వామి ఫల పంచామృతలతో అభిషేకం చేయించి రామకోటి పుస్తకాలకు పూజా కార్యక్రమం చేయడం జరిగింది .దేవాలయ ప్రాంగణంలో భక్తులతో సహా 11 ప్రదక్షిణలు చేసి రామకోటి గర్భాలయంలో రామకోటిని వేయడం చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో భజన సంకీర్తనలతో కోలాట దాండియాలతో ఆలయ ప్రాంగణంలో రామకోటి స్తూపంలో పుస్తకాలు వేయడం జరిగింది. ధ భజన మండలి గౌరవ అధ్యక్షులు గర్రవెల్లి ఆంజనేయులు రమాదేవి, వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠ భజన మండలి బృందం సంధ్య శ్రీధర్ గౌడ్ , వీణవంక గోవిందస్వామి, శ్రీధర్ గట్టయ్య స్వామి, మహీధరరావు, ధర్మారం సారయ్య ,తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం



**కరీంనగర్, మర్చి 9(నినాదం న్యూస్):**
కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ ఆదివారంనాడు భాద్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న ఆయన నూతన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా నియమించబడ్డారు. బాధ్యతల స్వీకరణకు కరీంనగర్ కు విచ్చేసిన గౌస్ ఆలం ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా ఉన్న అభిషేక్ మొహంతి ఐపీఎస్ ను పూల మొక్కను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనరేట్ లోని నేరాలు , శాంతి భద్రతల గురించి తెలుసుకున్నారు. నూతన పోలీసు కమీషనర్ కు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం కమిషనరేట్ లోని పోలీస్ అధికారులు నూతన పోలీసు కమీషనర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా నేరాల నియంత్రణ పై ప్రధాన దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలు కాపాడటం, రోడ్డు భద్రత, ఉల్లంఘనల నివారణ, పట్టణ పోలీసింగ్‌పై దృష్టి సారించడం, పౌర-ఆధారిత పోలీసింగ్ సేవలు , ప్రజా భద్రతా సమస్యలు పరిష్కరించుట కృషి చేస్తామన్నారు. పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామన్నారు. కమిషనరేటులోని పోలీసు అధికారుల, సిబ్బంది సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ కమిషనరేట్ లోని ఏసీపీ లు , ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు


- ప్రతి మగవాడి విజయం వెనుక స్త్రీ పాత్ర కీలకం
- వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అఖిలాండం



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్) :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలను వాసవి వనిత క్లబ్ సభ్యులతో పాటు ఆర్యవైశ్య మహిళలు పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అఖిలాండమ్ సంధ్యారాణి దోమ కుంట్ల జ్యోతి మాట్లాడుతూ, సమాజంలో మహిళల పాత్ర కీలకమని ప్రస్తుతం ఉన్న ఈ పరిస్థితుల్లో మగవాడితో దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారు అన్నారు. గృహిణిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నది మహిళలే అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవ రోజుగా గుర్తించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. వాసవి వనిత క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఆడది అంటే అబల కాదు సభల అని నిరూపించే రోజులు వచ్చాయని ప్రతి రంగంలో మహిళలు తమ వంతు పాత్ర పోషిస్తూ మగవాళ్ళతో సమానంగా పోటీ పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. అనంతరం వివిధ వేషాదరణతో పిల్లలు చేసిన నృత్యాలు పెద్దలను ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన పిల్లలకు వాసవి వనిత క్లబ్ ద్వారా బహుమతులు ప్రధానం చేశారు. క్లబ్ సభ్యులతో పాటు మహిళలందరూ కూడా ఉత్సాహంగా పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో కూడా వాసవి వనిత క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నీరజ దంపతుల కూతురు వైష్ణవి సుఖేష్ రెడ్డిల వివాహం ఆదివారం కరీంనగర్ లోని వసుధ కన్వెన్షన్ హాల్ లో జరగగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై నూతన వధూవరులైన వైష్ణవి సుఖేష్ రెడ్డిలను ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు వావిలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ వనరాశి జాన్ పాల్గొన్నారు.

# పింక్ కలర్ జామ పండ్లలో పోషకాలెన్నో..



జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. తెలుపు రంగు పండ్లను మనం ఎక్కువగా చూస్తుంటాం. అలాగే పింక్ రంగులో ఉండే జామ పండ్లు కూడా మనకు దర్శనమి స్తుంటాయి. అయితే పింక్ కలర్ జామ పండ్లను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ఎందుకంటే ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్ ఉంటాయి.

అందుకనే అవి పింక్ రంగులో ఉంటాయి. ఈ క్రమంలోనే పింక్ రంగు జామ పండ్లను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే ఈ పండ్లలో పొటాషియం, పెక్టిన్ కూడా ఎక్కువగానే ఉంటాయి. 100 గ్రాముల పింక్ కలర్ జామ పండ్లను తింటే 20 శాతం ఫైబర్ లభిస్తుంది. అలాగే విటమిన్లు ఎ, బి1 (థయామిన్), బి2 (రైబో ఫ్లేవిన్), బి3 (నియాసిన్), విటమిన్ ఇ కూడా ఈ పండ్లను తినడం వల్ల మనకు లభిస్తాయి. కనుక పింక్ కలర్ జామ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పింక్ కలర్ జామ పండ్లలో ఫైబర్, పెక్టిన్ అధికంగా ఉండడం వల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. 100 గ్రాముల జామ పండ్లను తింటే 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మనల్ని రోగాల బారి నుంచి రక్షిస్తుంది. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్, లైకోపీన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. వీటి వల్ల చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా మారుతారు.

**అధిక బరువు తగ్గేందుకు..**

పింక్ కలర్ జామ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈ పండ్లలో ఫైబర్, నీరు ఎక్కువగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు పింక్ కలర్ జామ పండ్లను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. పింక్ కలర్ జామ పండ్లలో ఫైబర్, పెక్టిన్ అధికంగా ఉండడం వల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. అలాగే ఈ పండ్లను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది కనుక రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ లో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పింక్ కలర్ జామ పండ్లతో మనం అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఇవి మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తినండి.





# సీజన్‌లో నారింజ పండును తినడం మరిచిపోకండి..!

నినాదం అవని 10



నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. వీటి వాసన చూస్తే చాలు చాలా ప్రశాంతమైన ఫీలింగ్ కలుగుతుంది. తాజాదనపు అనుభూతిని ఇస్తాయి. నారింజ పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ఈ సీజన్‌లో కచ్చితంగా రోజుకు ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వేసవి కాలంలో సహజంగానే మన శరీరంలోని ద్రవాలు త్వరగా ఆవిరైపోతుంటాయి. మూత్రం కన్నా చెమట ఎక్కువగా వస్తుంది. అయితే ఈ సమస్యను తగ్గించేందుకు, మూత్రం ఎక్కువగా వచ్చేలా చేసేందుకు నారింజ పండ్లు దోహదం చేస్తాయి. దీంతో శరీరంలోని ద్రవాలు పోకుండా ఉంటాయి. అలాగే వ్యర్థాలు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లి పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది.

**రోగ నిరోధక శక్తికి..**

నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. తరచూ దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధుల బారిన పడుతున్నవారు నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే ఎంతో ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. దీంతో చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా ఉండి ప్రకాశిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. సినీ తారలు చాలా మంది నారింజ పండ్లను రోజూ తింటారు. అందుకనే వారు వృద్ధాప్య వచ్చినా కూడా యవ్వనంగానే కనిపిస్తారు. కాబట్టి మీరు కూడా ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించాలంటే నారింజ పండ్లను తింటుండాలి.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..**

ఈ పండ్లలో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా అజీర్తి సమస్య తగ్గుతుంది. భోజనం చేశాక కొందరికి సరిగ్గా జీర్ణం కాదు. అలాంటి వారు నారింజ పండ్లను తింటుండాలి. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా ఈ పండ్లను తింటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. మలబద్దకానికి కూడా నారింజ పండ్లు చక్కని ఔషధంలా పనిచేస్తాయి. మలబద్ధకం ఉన్నవారు నారింజ పండును రోజుకు ఒకటి తింటుంటే ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు గాయాలు, పుండ్లను త్వరగా మానేలా చేస్తుంది. గాయాలు లేదా పుండ్లు అయిన వారు రోజుకు ఒక నారింజ పండును తింటుంటే త్వరగా వాటిని మానేలా చేయవచ్చు.

**అధిక బరువు తగ్గేందుకు..**

అధిక బరువును తగ్గించేందుకు కూడా నారింజ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. అలాగే ఫైబర్ అధికంగా లభిస్తుంది కనుక ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గవచ్చు. నారింజ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కణజాలాన్ని రక్షిస్తాయి. వ్యాధుల బారిన పడకుండా చూస్తాయి. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఎందుకంటే నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఈ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కనుక షుగర్ ఉన్నవారు ఈ పండ్లను నిరభ్యంతరంగా తినవచ్చు. ఇలా నారింజ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.


నినాదం మార్కెట్

NINADAM

MARKET

# వాట్సాప్‌లో ఆకట్టుకుంటున్న అదిరే ఫీచర్..

**- ఏఐ సాయంతో గ్రూప్ ఐకాన్**



ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్‌లో వాట్సాప్‌ను యువత ఎక్కువగా వాడుతున్నారు. అలాగే వాట్సాప్ గ్రూప్స్ ద్వారా అఫిషియల్, ఫ్రెండ్స్ గ్రూప్స్ పెట్టుకుని అందరూ కనెక్ట్ అవుతున్నారు. ఇంత ప్రాచుర్యం పొందిన వాట్సాప్‌లో గ్రూప్స్ కోసం ఓ కొత్త ఫీచర్ రాబోతుంది. గ్రూప్ చాట్‌ల కోసం వాట్సాప్ కొత్త ఏఐ ఆధారిత ప్రొఫైల్ పిక్చర్ జనరేటర్‌ను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ ఫీచర్ ప్రస్తుతం పరిమిత బీటా వినియోగదారులకు అందుబాటులో ఉంచి పరీక్షిస్తున్నారు. మెటా ఏఐను ఉపయోగించి పర్సనలైజ్డ్ ప్రత్యేకమైన గ్రూప్ ఐకాన్స్ సృష్టించవచ్చు. అయితే ఈ ఫీచర్ గురించి మిగిలిన వివరాలతో పాటు అందరి వినియోగదారులకు ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో వంటి వివరాలను ఓ సారి తెలుసుకుందాం. వాట్సాప్ ఏఐ ప్రొఫైల్ పిక్చర్ జనరేటర్ యూజర్లు తమకు కావాల్సిన ఇమేజ్‌ను టెక్ట్స్ ప్రాంప్ట్‌ని ఉపయోగించి వివరించడం ద్వారా కస్టమ్ గ్రూప్ ప్రొఫైల్ చిత్రాలను సృష్టించవచ్చు. అయితే ప్రస్తుతానికి ఈ ఫీచర్ పర్సనల్ ప్రొఫైల్ చిత్రాల కోసం ఉపయోగంలో ఉండదు. అలాగే వినియోగదారులు వారి గ్రూప్‌నకు సంబంధించిన థీమ్, ఆసక్తులు లేదా వైబ్ ఆధారంగా వివరణలను నమోదు చేయవచ్చు. అప్పుడు ఏఐ ఇచ్చిన ప్రాంప్ట్‌కు సరిపోయే చిత్రాన్ని రూపొందిస్తుంది. అలాగే ఏఐ ఫీచర్ ఫ్యూచరిస్టిక్ టెక్, ఫాంటసీ లేదా ప్రకృతి ప్రేరేపిత డిజైన్‌ల వంటి ముందే సెట్ చేయబడిన థీమ్‌లను అందించవచ్చు. దీని వల్ల వినియోగదారులు అద్భుతమైన విజువల్స్‌ను సృష్టించడం సులభం అవుతుంది. వాట్సాప్ ఏఐ ప్రొఫైల్ పిక్చర్ జనరేటర్ ఫీచర్ ప్రస్తుతం బీటా పరీక్షకులకు అందుబాటులో ఉంది. అలాగే ఆండ్రాయిడ్‌లోని కొంతమంది వాట్సాప్ బీటా టెస్టర్స్ ఇప్పటికే ఏఐ- జనరేటెడ్ గ్రూప్ ఐకాన్‌లకు యాక్సెస్‌ను పొందారు.బీటా టెస్టింగ్ ప్రోగ్రామ్‌లో భాగం కాని వినియోగదారులకు కూడా ఆండ్రాయిడ్ కోసం వాట్సాప్‌కు సంబంధించిన స్థిరమైన వెర్షన్‌లో ఈ ఫీచర్ కనిపిస్తుంది. అలాగే ఐ ఫోన్ వినియోగదారులకు మాత్రం ఈ అప్‌డేట్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో? అనే విషయంపై అధికారిక సమాచారం లేదు. కానీ త్వరలోనే అందుబాటులోకి వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



# మార్కెట్‌లో ఈవీ స్కూటర్ల జోరు

భారతదేశంలోని ఆటోమొబైల్ రంగంలో ప్రస్తుతం ఈవీ వాహనాల జోరు పెరిగింది. ముఖ్యంగా ఈవీ స్కూటర్ల అమ్మకాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు ఈవీ స్కూటర్ల వెర్షన్లు రిలీజ్ చేస్తున్నాయి. అయితే విరివిగా దొరికే ఈ స్కూటర్స్‌లో ఏ స్కూటర్ ఎంచుకోవాలనే అనుమానం అందరికీ ఉంటుంది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో అందుబాటులో ఉండే ఈ స్కూటర్స్‌లో మహిళలు ఎక్కువగా ఇష్టపడే స్కూటర్లపై ఓ లుక్కేద్దాం. ఫ్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటార్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్‌ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ఫ్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 /వీఎ2 ఫ్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటార్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్‌ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ఫ్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి. ఓలా ఎస్1 ఎయిర్ ఈవీ స్కూటర్ ధర రూ. 1.07 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 151 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్ 5.5 సెకన్లలో 0 నుంచి 60 కి.మీ.ల వేగాన్ని అందుకుంటుంది. ఈ స్కూటర్ గరిష్టంగా గంటకు 90 కి.మీ.ల వేగంతో దూసుకుపోతుంది. ఫీచర్ల పరంగా ఈ స్కూటర్ ఏడు అంగుళాల కలర్ టీఎఫ్‌టీ స్క్రీన్, మూవ్ ఓఎస్ 4.0, డిజిటల్ స్పీడోమీటర్‌తో పాటు నావిగేషన్, బ్లూటూత్, వైఫైలతో వస్తుంది. హీరో ఎలక్ట్రిక్ ఆప్టిమా సీఎక్స్ ఈవీ స్కూటర్ ధర రూ.1.06 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ స్కూటర్ 550 వాట్స్ బీఎల్‌డీసీ మోటారుతో శక్తిని పొందుతుంది. అలాగే ఈ స్కూటర్ 1.2 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తుంది. 52.2వీ, 30 ఏహెచ్ లిథియం ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4-5 గంటలు పడుతుంది. ఈ స్కూటర్ సింగిల్, డబుల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తుంది. డబుల్ బ్యాటరీ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ.లు ప్రయాణించగలదు, గంటకు 45 కి.మీ.ల గరిష్ట వేగాన్ని అందుకోగలదు. నియో ఎస్‌ఎక్స్ ఎట్రాన్స్ ఈవీ స్కూటర్ రూ. 73,999 (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉంటుంది.

# క్షణాల్లో రైలు టిక్కెట్ బుక్ చేసుకోవాలా



భారతీయ సంప్రదాయంలో పండగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా వీటిని జరుపుకొంటారు. చదువుల కోసం, ఉద్యోగాల నిమిత్తం, వ్యాపారం చేస్తూ వేరే ప్రాంతాలలో స్థిరపడిన వారందరూ తమ సొంటి గూటికి చేరుకుంటారు. ప్రస్తుతం దేశంలో మరో ప్రముఖ పండగ సందడి మొదలైంది. మార్చి 13, 14 తేదీల్లో అందరికీ ఇష్టమైన హెూలీ పండగ రానుంది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రైలు టిక్కెట్లను బుక్ చేసుకోవడంలో బిజీగా ఉంటారు. అయితే ఈ కింద తెలిపిన చిట్కాలను పాటిస్తే తక్షణమే టిక్కెట్లను బుక్ చేసుకునే వీలుంటుంది. హెూలీ పండగకు ఇంకా కేవలం ఐదు రోజులు మాత్రమే సమయం ఉంది. సొంతూళ్లకు రావడానికి ఇప్పటికే టిక్కెట్లు బుక్ చేసుకున్నవారికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ పని ఒత్తిడిలో పడి టిక్కెట్లు రిజిర్వేషన్ చేసుకోనివారు మాత్రం హైరానా పడుతుంటారు. ఇలాంటి వారు అనేక సమస్యలు ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో ఈ కింది తెలిపిన చిట్కాలను పాటిస్తే ధ్రువీకరించిన టిక్కెట్లను వెంటనే బుక్ చేసుకోవచ్చు. సమయం ఆలస్యం కాకుండా త్వరితగతిన తీసుకునే అవకాశం కలుగుతుంది.

**ఐఆర్ సీటీసీ యాప్..**

రైలులో ప్రయాణించాలనుకునే వారందరూ ముందుగా ఐఆర్ సీటీసీ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. దానిలోకి లాగిన్ అవ్వండి. మీరు ఎక్కాల్సిన రైలు పేరు, నంబర్ ను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలి. టిక్కెట్ బుక్ చేసుకునే సమయంలో వేర్వేరు రైలు నంబర్లు, మార్గాలను నమోదు చేయాల్సిన అవసరం లేకుండా ముందుగానే వాటిని సేవ్ చేసుకోండి.

**మాస్టర్ లిస్ట్**

ధ్రువీకరించిన టిక్కెట్లను పొందడం కోసం ముందుగానే ప్రయాణికుల మాస్టర్ లిస్ట్‌ను సిద్ధం చేయాలి. దీనిలో ప్రయాణించేవారి పేర్లు, బెర్త్ ప్రాధాన్యతలు, ఆహార ప్రాధాన్యతలను నమోదు చేసుకోవచ్చు. ఈ సమాచారమంతా ముందుగానే సేవ్ చేసుకోవడం వల్ల టిక్కెట్లు బుక్ చేసుకునేటప్పుడు మీ సమయం ఆదా అవుతుంది. ఐఆర్సీటీసీ ఖాతాలోని మై ప్రొఫైల్ అనే విభాగానికి వెళ్లడం ద్వారా మాస్టర్ జాబితాను తయారు చేసుకోవచ్చు.

**ఇ-వాలెట్**

టిక్కెట్ల సొమ్మును త్వరితగతిన చెల్లించడానికి యూపీఐ వాలెట్ ఉపయోగించడం మంచిది. దీని ద్వారా త్వరితగతిన చెల్లించే అవకాశం కలుగుతుంది. , ఇంటర్నెట్ బ్యాంకింగ్ కన్నా ఇదే మంచి విధానం. ఎందుకంటే ఇంటర్నెట్ బ్యాంకింగ్ లో లాగిన్, పాస్ వర్డ్, ఓటీపీ నమోదు చేయడానికి సమయం పడుతుంది. కాబట్టి నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్ కార్డు ద్వారా ఐఆర్సీటీసీ ఇ-వాలెట్ కు డబ్బును పంపవచ్చు.

## చెన్నూరు వాకర్ సొసైటీ ఎన్నికల్లో పులుముకున్న రాజకీయ రంగు



**చెన్నూర్ మార్చి 9 ( నినాదం న్యూస్ ):**
నూతన కార్యవర్గం ఏర్పాటు కు జరిగిన ఎన్నికలలో రహస్య ఓటింగ్ పద్ధతి నిర్వహించక పోవడం పై సింహభాగం సభ్యులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు.ఈ ఎన్నికలు పూర్తి విమర్శలకు దారి తీసింది. నూతన కార్యవర్గం ఏర్పాటు ఎన్నికలలో కొందరు నేతలు జోక్యం చేసుకోవడం పట్ల పలు రకాల విమర్శలు వెలువెత్తుతున్నాయి.రహస్య ఓటింగ్ పద్ధతిలో ఓటింగ్ జరగక నేతల జోక్యంతో ఏకగ్రీవం చేయడం పట్ల మిగతా సింహ భాగం సభ్యులు విముకత ప్రదర్శిస్తున్నారు.వాకర్స్ సొసైటీలోనూ రాజకీయ నాయకుల పాత్ర ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.మరి ఏ ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించక ఏకగ్రీవం చేశారో తెలియడం లేదని పలువురు సభ్యులు చాటుమాటున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చాలావరకు చురుకుగా ఉండే సభ్యులు ఈ సొసైటీ నుంచి బయటికి వెళ్లే ఆలోచనలో ఉన్నారు.ఏకగ్రీవం కాకుండా రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు జరిగితే బాగుంటుందని పలువురు సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

## అభివృద్ధి ప్రధాత మంత్రి శ్రీధర్ బాబు



**మంథని మార్చి 9 (నినాదం న్యూస్):**
మంథని అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అని ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆదివారం మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో రోడ్ల మరమ్మత్తుకై 10 లక్షలు మంజూరు చేయించినందుకు ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత అని, మంత్రి చొరవతో ఖానాపూర్ గ్రామానికి భారీ ఎత్తున మంజూరు కావడం సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారి అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పుట్ట సుధాకర్, జంజర్ల నరేష్, యువజన విభాగం అధ్యక్షుడు పెగడ రాజు, ఉపాధ్యక్షుడు జంజర్ల శ్రావణ్, ఎస్సీ సెల్ డివిజన్ ఉపాధ్యక్షుడు మంథని సమ్మయ్య, నాయకులు బాస అశోక్, సంగెం గట్టయ్య, సందేవన మధుకర్, రాధారపు కోటేష్, జంజర్ల చందర్, సోషల్ మీడియా ఇన్చార్జి రాకేష్, పర్యవేన సంతోష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 1963 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చెన్నూర్ మార్చి 9 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ లో 1963 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అన్నపూర్ణ నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.
ఈ సందర్భంగా కవి బ్రమ్మ శ్రీ కవి భూషణ కొమ్మెర రాజేశ్వర్ రావు రచించిన సీతా చరిత్ర, రుక్మిణి కళ్యాణం పుస్తకాన్ని ఆవిష్కరించారు.పలువురు పెద్దలకు కవులకు శాల్వకప్పి పూలమాలలతో సత్కరించారు..

# బెదిరింపు వసూళ్లకు పాల్పడుతున్న నయీమ్ పాషా అరెస్టు

**• మంచిర్యాల ఏసిపి ప్రకాష్**



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 9(నినాదం న్యూస్):**
బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్న నయీమ్ పాషాతో పాటు మరో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని మంచిర్యాల ఏసిపి ప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిందితుడు నయీమ్ పాషా ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ మంచేర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ గా పనిచేయుచున్నాడు. నిందితుడు కొన్ని రోజులు రిపోర్టర్ గా పనిచేసినాడు. ఆ తర్వాత ఎమ్మెల్యే ఎలక్షన్ సమయంలో అమ్ ఆద్మీ పార్టీ తరఫున పోటీ చేసి కొంత ఆర్థికంగా నష్టపోయినాడు. ఆ తర్వాత తన యొక్క కుటుంబ పోషణ, భారంగా అనిపించడంతో ఏ విధంగానైనా సులువుగా డబ్బులు సంపాదించాలని అనుకొని నిందితుడు సహాయంగా ఉండుటకు తన స్నేహితులైన నల్ల నాగేంద్రప్రసాద్ మరియు కొంటు రాజేందర్ లు కలిసి ఉద్యోగులకు ఎవరికైనా ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ లో సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించుతాను అని చెప్పి వారి వద్ద నుండి కూడా డబ్బులు తీసుకునేవారు. సమాజంలో అనుమతిని మించి ఎవరైనా వ్యక్తులు ఏమైనా వస్తువులు షాపులలో అమ్మిన వాటిని ఆసరాగా చేసుకొని వారిని బెదిరించి మరియు, ఆర్టిఐ ఆక్ట్ ద్వారా సమాచారం కోరుతూ అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తూ అంతేకాక తక్కువ ధరకు ఎవరైతే భూములను కొంటున్నారో వారిని కబ్జా పేరుతో బెదిరించే వాళ్ళు. వారు వినకపోతే వారివద్ద నుండి బలవంతంగా నైనా వారి వద్ద నుంచి డబ్బులు తీసుకుని వారి యొక్క జీవనాన్ని విలాసవంతంగా గడుపుతూ ఉండే వాళ్ళు. నయీమ్ పాషా మరియు అతని స్నేహితులైన నల్ల నాగేంద్రప్రసాద్ మరియు కొంటు రాజేందర్ లు కలిసి ఫిబ్రవరి 26న రాయల్ టాకీస్ చౌరస్తా లో హరిహర టీ స్టాల్ ను నడిపే రావిపాటి అన్వేష్ వద్ద నుండి ఎలాగైనా డబ్బులు తీసుకోవాలని ఉద్దేశంతో అతని వద్దకు వెళ్లి మేము రిపోర్టర్ ను మరియు ఆమ్ ఆద్మీ పార్టీ మంచేర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ అని చెబుతూ, నువ్వు టీ తోపాటు కూల్ డ్రింక్స్ అమ్ముతున్నావు. నీకు పర్మిషన్ ఉందా ట్రేడ్ లైసెన్సు వుందా, నువ్వు ఇంకా ఏమేమి చేస్తున్నావు నాకు అన్నీ తెలుసు అని అన్వేష్ బెదిరించి వెళ్లి పోయినారు . మరల తేదీ 28 న సమయం సాయంత్రం 5 గంటలకు టీ స్టాల్ వద్దకు నహీం పాషా పాటు తన యొక్క స్నేహితులైన నల్ల నాగేంద్రప్రసాద్ మరియు కొంటు రాజేందర్ లు కలిసి వెళ్ళి అన్వేష్ ను బెదిరించి పదివేల రూపాయలు ఇస్తావా లేకపోతే చంపుతాము నువ్వు షాప్ ఎట్లా నడుపుతావు చూస్తాం అని అనగా అన్వేష్ వారికీ భయపడి నా దగ్గర డబ్బులు లేవు ఏం లేవు అన్నాడు కానీ వారు అతని వద్ద డబ్బులు తీసుకోవాలనే ఉద్దేశంతో అన్వేష్, చేతిలోని మొబైల్ ను బలవంతంగా తీసుకొని అన్వేష్ ను బెదిరించి అన్వేష్, యొక్క ఫోన్ పే నెంబర్ . 9581819200.. ద్వారా, నహీం పాషా ఫోన్ నం. 9573023795 కు పదివేల రూపాయలను అతని ఫోన్ పే ద్వారా పంపించుకున్నాడు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్ళిపోతూ ఈ విషయం ఎవరికైనా చెప్తే నీ అంత చూస్తానని బెదిరించి వెళ్ళిపోయినారు. ఈ విషయం గురించి రావిపాటి అన్వేష్, వారి ముగ్గురు పైన సి సి సి నస్పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు అయ్యింది అని తెలిసి ఎవరికీ తెలియకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. నయీమ్ పాషా ఫోన్ పే ద్వారా పంపించుకున్న మొబైల్ దొరికితే ఎవిడెన్స్ దొరుకుతుందని అట్టి ఫోన్ ను పగలగొట్టి గోదావరిఖని కి వెళ్తూ గోదావరి నది లో పడవేసినాడు. ఆ రోజు నుండి పోలిసు వారికి దొరకకుండా తప్పించుకొని తిరుగుతుండగా, ఆదివారం నహీం పాషా ఇంటికి వెళ్లి నహీం పాషా పట్టుకొన్నాము. దర్యాప్తు అనంతరం %వీణ%. నహీం పాషా కి సహకరించిన కొంటు రాజేందర్, నల్ల నాగేంద్ర ప్రసాద్ లలో . నహీం పాషా మరియు కొంటు రాజేందర్ లను ఇద్దరినీ అరెస్ట్ చేసి, ఈ రోజు రిమాండ్ కు తరలించారు. మూడోవ నిందితుడు నల్ల నాగేంద్ర ప్రసాద్ పరారిలో ఉన్నాడు.
నిందితులు గతంలో తీగల శివకుమార్ తండ్రి :హరినాథ్ అనే వ్యక్తి రెండు ఎకరాల భూమిని బొజ్జ లక్ష్మి వ్యక్తి దగ్గర కొనుగోలు చేసి ఆమె అనుమతితోనే భూమిని చదను చేయుటకు పనులు కొనసాగించగా అదే సమయం లో నిందితులు ముగ్గురు నహీం పాషా, నల్ల నాగేంద్రప్రసాద్ మరియు కొంటు రాజేందర్ లము కలిసి అట్టి చదను చేసే భూమి వద్దకు వెళ్లి మేము తీగల శివకుమార్ తో ఈ భూమిని కొన్నందుకు మాకు పది లక్షల రూపాయలు ఇవ్వాలి లేకపోతే ఈ భూమిని కబ్జా చేస్తామని అతన్ని బెదిరించినారు. అప్పుడు అతను ఎందుకు ఇవ్వాలి డబ్బులు అనగా ఇక్కడ భూమిని కొన్నవాల్లందరూ మాకు డబ్బులు ఇవ్వాలి అని అతన్ని ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టినారు. లేకపోతే నీ అంతు చూస్తామని బెదిరించినాము అయిన ఇవ్వక పోవటం తో అతన్ని చంపుతామని బెదిరించి అతన్ని దొరికిన బండలతో కొట్టినారు. అతను మమ్మల్ని చూసి భయపడి అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయినాడు. ఇట్టి విషయంపై కూడా వారిపైన నస్పూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. నస్పూర్ మరియు మంచేర్యాల ప్రజలకు తెలియచేయనిది ఏమనగా ఎవరైనా వ్యక్తులు బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేసిన డబ్బులు ఆశించిన బయపడకుండా పోలీస్ వారికీ తెలియ చేసినచో వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, నస్పూర్ ఎస్సై సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం

**• ప్రెస్ అండ్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 9(నినాదం న్యూస్):**
క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన పెంచేందుకు ఆదివారం "యాంటీ డ్రగ్ %-% ప్రెస్ అండ్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్" పేరుతో మందమర్రిలో క్రికెట్ పోటీ నిర్వహించారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో ఒక్క పరుగు తేడాతో పోలీసుల జట్టు విజయం సాధించింది. విజేతలకు, రన్నరప్‌లకూ బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలు నాశనమవుతున్నాయని పేర్కొన్నారు. చిన్న వయసులోనే యువత ఈ వ్యసనాల బారిన పడటం భవిష్యత్‌ను ప్రమాదంలో పడేస్తోందని పేర్కొన్నారు డ్రగ్స్ వలలో చిక్కుకున్నాక బయటపడటం చాలా కష్టతరమని, క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతంగా ముందుకు రావాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసులు మాత్రమే కాకుండా, ప్రజలందరూ కలిసి కృషి చేయాలి. క్రీడలు యువతను నేరాల నుంచి దూరంగా ఉంచేందుకు మంచి మార్గమని పేర్కొన్నారు. అందరూ ఈ భూతాన్ని తరిమికొట్టేందుకు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంజీవ్, ఎస్ఐలు, పోలీస్ కానిస్టేబుళ్ళు, మందమర్రి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆధునికయుగంలో అన్నీ రంగాల్లో మహిళలు



**పెద్దపల్లి, మార్చి09(నినాదం న్యూస్):**
ఆధునికయుగంలో మహిళలు అన్నీ రంగాల్లో రాణించడం గొప్ప విషయమని పలువురు వక్తలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ముత్యాల పోచమ్మవాడలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గడిచిన పదేళ్లలో సైనిక, రక్షణ, అంతరిక్ష ప్రయోగ రంగంలో మహిళల పాత్ర విశేషంగా పెరిగిందన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో సైతం పురుషులకు ధీటుగా మహిళాశక్తి తన ప్రభావాన్ని పంచుకుంటోందని,ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళల ప్రాముఖ్యత పెరగడం గొప్ప పరిణామమన్నారు.అంతకుముందు మహిళలకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి ఫుడ్ బ్యాంకు వ్యవస్థపాక అధ్యక్షులు మంథని నర్సింగ్ బహుమతులు అందజేశారు.ఈ వేడుకల్లో వార్డు మహిళలు పాల్గొన్నారు.

### చిడుతల రామాయణం ప్రదర్శన



**చెన్నూర్ మార్చి 9 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ లో నీ బేతాల వాడలో ఘనంగా చిడుతల రామాయణం ప్రదర్శన తరతరాలనుండీ ఆచారంగా వస్తున్న కలకు ను ప్రదర్శించారు.రామయాంలో అన్న మహత్తర సారాంశాన్ని వీక్షించడానికి చెమ్నూర్ ప్రాంతంలో నుండే కాక ప్రక్క నున్న గ్రామాల నుండి వీక్షించే తందుకు తండోపతండాలుగా తరలి వచ్చారు.ఈసందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ తరతరాలుగా సంప్రదాయంగా వస్తున్న కలను నేటికీ తాము కొనసాగించడం సంతోషంగా ఉందని.దీనితో మన భారతీయ చరిత్ర గొప్ప రామాయణాన్ని ప్రజలకు పిల్లలకు తెలియ పర్చే కార్యక్రమాలు సదా నిర్వహిస్తే .రాబోయే కాలంలో కనుమరుగయ్యే కళలకు ప్రాణం పోసిన వారు అవుతారని వారు తెలిపారు..

## హైదరాబాదులో జరిగే మహాసభకు తరలిన పద్మశాలీలు

**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్):**
హైదరాబాదు లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే 17 వ అఖిలభారత పద్మశాలి మహాసభకు పద్మశాలి లు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మంగళవారం హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి లోజరిగే 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ,8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభ కు వీణవంక మండలం నుండి ఆలె మదుసుదన్ ఆద్వర్యంలో 21 మంది సభకు వెల్లడం జరిగింది. గంగారాం మాజీ సర్పంచ్ కుమారస్వామి, గాదె గుణసాగర్, ఉయ్యాల చంద్రమౌళి,అడిగిప్పల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

### గంగా దేవి జన్మస్థానం.. మహా మృత్యుంజయ మంత్రాన్ని

# అందించిన గ్రామం ఎక్కడ ఉందో

**భారతదేశం ఆధ్యాత్మికత నెలవు. అనేక పురాతన, అద్భుత దేవాలయాలు ఉన్నాయి. అలాంటి ఒక ఆలయం ఉత్తరాఖండ్‌లో ఉంది. ఈ ఆలయం పేరు ముఖ్వా. ముఖ్వా పర్వతాలపై ఉన్న ఒక అందమైన గ్రామం.**

**రాష్ట్రంలోని ఉత్తరకాశి జిల్లాలోని హర్షిల్ లోయలో నది ఒడ్డున ముఖ్వా గ్రామం ఉంది. ఈ ముఖ్వా గ్రామాన్ని ముఖిమత్ అని కూడా పిలుస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ఆలయంలో పూజలు చేయడంతో ఈ ఆలయం ఏమిటి దీని ప్రాముఖ్యత ఏమిటి అని తెలుసుకోవాలని చాలా మంది ఆసక్తిని చూపిస్తున్నారు. ముఖ్వా ఆలయం ఎందుకు అంత ప్రసిద్ధి చెందింది దాని ప్రాముఖ్యత ఏమిటో తెలుసుకుందాం.**







వాస్తవానికి ఉత్తరకాశి జిల్లాలోని హర్షిల్ లోయలో నది ఒడ్డున ఉన్న ఈ గ్రామం మాతంగ ఋషికి పుట్టినిల్లు. ఈ గ్రామానికి మాతంగ ఋషి పేరు మీదుగా మఖ్వా అని పేరు వచ్చింది. మాతంగ ఋషి తపస్సు చేసి.. శీతాకాలంలో ఈ ప్రదేశంలోనే కొలువై ఉండమని గంగా దేవి నుంచి వరం పొందాడు. ఈ ప్రదేశాన్ని గంగా మాత జన్మభూమి అని కూడా పిలుస్తారు. శీతాకాలంలో ఈ గ్రామం గంగా దేవి నివాసంగా ఉంటుందని చెబుతారు. అంతేకాదు మార్కండేయ మహర్షి ఈ ముఖ్వా గ్రామంలో తపస్సు చేసినట్లు పురాణ కథనం. ఈ గ్రామ సమీపంలోని మార్కండేయ గ్రామంలో మార్కండేయ మహర్షి మార్కండేయ పురాణాన్ని రచించాడు. ప్రసిద్దిగాంచిన మహా మృత్యుంజయ మంత్రాన్ని సమస్త మానవాళికి అందించాడు.

**ఈ ఆలయం ఎందుకు ప్రసిద్ధి చెందింది**

శీతాకాలం ప్రారంభానికి ముందు గంగా దేవి విగ్రహాన్ని గంగోత్రి ధామ్ నుంచి ముఖ్వా గ్రామానికి భక్తుల ఊరేగింపుగా తీసుకువస్తారు. శీతాకాలంలో గంగోత్రి ధామ్‌లో భారీ హిమపాతం ఉంటుంది. దీంతో గంగోత్రి ఆలయ తలుపులు మూసివేస్తారు. అప్పుడు గంగా దేవి విగ్రహాన్ని ముఖ్వాలోని ముఖింనాథ్ ఆలయానికి తీసుకొస్తారు. ఈ గ్రామం గంగా మాత శీతాకాల నివాసం. గంగాదేవిని 6 నెలల పాటు ఇక్కడే ఉంచి పూజలు చేస్తారు. ఈ గ్రామం గంగా మాత నివాసం. ఆమె విగ్రహాన్ని ఈ గ్రామానికి తీసుకువచ్చినప్పుడు, స్థానిక ప్రజలలో చాలా ఉత్సాహం కనిపిస్తుంది.

**ముఖ్వా ఆలయ ప్రాముఖ్యత**


ఆరు నెలల పాటు ముఖ్వా గ్రామంలో గంగా దేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. నమ్మకాల ప్రకారం ఇక్కడ గంగా దేవిని పూజించే వారి కుటుంబ జీవితంలో సుఖ సంతోషాలు ఉంటాయని.. సిరి సంపదలు లభిస్తాయని నమ్మకం. ముఖ్వా గ్రామంలో గంగా మాత ను పూజించే సంప్రదాయం చాలా పురాతనమైనది.

**ఆలయానికి ఎలా చేరుకోవాలి**

ముఖ్వా ఆలయాన్ని సందర్శించాలంటే మొదట రిషికేశ్ చేరుకోవాలి. దీని తరువాత రిషికేశ్ నుంచి ఉత్తరకాశి వెళ్ళాలి. తరువాత అక్కడ నుంచి హర్షిల్ వ్యాలీకి. ఈ ఆలయం దేశ రాజధాని ఢిల్లీకి దాదాపు 480 కిలో మీటర్ల దూరంలో ఉంది.


# పెళ్లి కూతురు గెటప్‌లో సమంత

**- రెండో పెళ్లికి రెడీ అయిందా**




టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అందంతో ఈ భామ అందరి టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అందంతో ఈ భామ అందరి మనస్సులని కొల్లగొడుతూ ఉంటుంది. సమంత.. నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకొని అతని నుండి విడిపోయి ఇప్పుడు సోలోగా ఉంటుంది. నాగచైతన్యకు విడాకులిచ్చిన తర్వాత మయోసైటిస్ కు గురైన సమంత సినిమాలకు కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే అంత పెద్ద వ్యాధిని కూడా ధైర్యంగా ఎదుర్కొన్న సమంత గెలిచింది. మయోసైటిస్ నుండి కోలుకున్న తర్వాత తిరిగి సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తుంది. హైదరాబాద్ లో నివసించడం కూడా చాలావరకు తగ్గించి ముంబయిలోనే ఎక్కువగా నివసిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి.ఇదే సమయంలో సమంత చాలాకాలం తర్వాత మా ఇంటి బంగారం సినిమాతో సమంత తెలుగులో రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది..ఈ సినిమాకు సమంతనే నిర్మాతగా వ్యవహరిస్తుండడం విశేషం..సమంత తెలుగులో రీఎంట్రీ ఇవ్వనుండటంతో ఆమె అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే సమంత ఎప్పటికప్పుడు తనకి సంబంధించిన క్యూట్ పిక్స్ షేర్ చేస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా సమంత బ్రైడల్ లుక్ పిక్స్ షేర్ చేసింది. ఈ పిక్స్ నెటిజన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. నార్త్ సైడ్ పెళ్లి కూతురి మాదిరిగా కనిపిస్తున్న సమంతని చూసి ఈ అమ్మడు రెండో పెళ్లి చేసుకోబోతుందా, అందుకే ఇలాంటి హింట్ ఇచ్చిందా అని ముచ్చటించుకుంటున్నారు. ఏది ఏమైన సమంత క్యూట్ లుక్స్ ప్రతి ఒక్కరి మనసులని దోచుకుంటున్నాయి. బాలీవుడ్ దర్శకుడు బాలీవుడ్ దర్శకుడు రాజు నిడుమోరుతో సమంత రిలేషన్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నా దీనిపై క్లారిటీ రావడం లేదు. ఇటీవల వీరిద్దరు కలిసి చెట్టాపట్టాలు వేస్తున్నారు. మరి కొద్ది నెలలోనే వీరు పెళ్లి చేసుకోనున్నారనే టాక్ నడుస్తుంది.

# షూటింగ్ నుంచి మహేశ్ బాబు వీడియో లీక్



దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఈ సినిమా వస్తుండటంతో పాటు మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించబోతున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిషాలో శరవేగంగా జరుపుకుంటుంది. అయితే ఈ షూటింగ్‌కి సంబంధించి ఒక వీడియో ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. మహేశ్ బాబు నడుచుకుంటూ వచ్చి వీల్ చైర్‌లో ఉన్న అతడిముందు మోకాలిపై ఉన్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే వీడియో లీక్ అవ్వడంపై రాజమౌళి సీరియస్ అయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే సినిమా నుంచి ఎటువంటి లీక్‌లు నటులు బయటపెట్టవద్దని అగ్రిమెంట్ తీసుకున్న రాజమౌళి ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది.

# సురేఖా వాణిలో ఇంత ఛేంజ్ ఏంటి..



క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖా వాణి గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. అనేక తెలుగు సినిమాలలో తల్లిగా, అక్కగా, అమ్మగా, వదినగా ఇలా ఎన్నో పాత్రలలో నటించి మెప్పించింది. అయితే ఏ సినిమాలో చూసిన కూడా సురేఖా వాణి చాలా పద్దతిగా చీరకట్టులో కనిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. అయితే ఈ మధ్య కాలంలో ఆమెలో వచ్చిన చేంజ్ చూసి అందరు అవాక్కవుతున్నారు. తల్లే కాదు కూతురు కూడా ఇంత బోల్డ్‌గా మారిందేంటని నెటిజన్స్ ముక్కున వేలేసుకుంటున్నారు. సురేఖా వాణికి సినిమా అవకాశాలు కూతురు సుప్రీతతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం, పార్టీలలో ఎంజాయ్ చేయడం వంటివి చేస్తుంది. సురేఖా వాణి కూతురు సుప్రిత కూడా చాలా బోల్డ్. నిత్యం సోషల్ మీడియాలో హవా నడిపించే సుప్రిత.. ఎప్పటికప్పుడు తన ఫ్రెష్ లుక్స్ పోస్ట్ చేస్తూ నెట్టింట మంట పెడుతుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ట్రీట్ ఇస్తూ యూత్ పల్స్ పట్టేసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మారుతుంది. అయితే కూతురితో తల్లి పోటీ పడడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి.. ఏకంగా పబ్‌లో చిందులు వేస్తూ మందు గ్లాస్ పట్టుకుని ఊగేస్తుంది సురేఖ వాణి. ఇదే పోస్ట్‌లో మోడ్రన్ డ్రెస్సులు వేసుకుని రోడ్డుపై కూర్చొని ఎద అందాలను ఆరబోస్తుంది. మరో ఫొటోలు థైస్ షో చేస్తూ కాకరేపుతుంది. ఈ మధ్య కాలంలో సురేఖా వాణి నిండా దుస్తులు వేసుకొని కనిపించింది చాలా తక్కువ. ఎప్పటికప్పుడు గ్లామర్ లుక్స్‌లో కనిపిస్తూనే కాక రేపుతుంది. సురేఖా వాణిలో వచ్చిన ఛేంజ్ చూసి అందరు అవాక్కవుతున్నారు. సురేఖా వాణి భర్త సురేష్ తేజ 2019 మే 6 ఆకస్మికంగా కన్నుమూయడంతో సురేఖ వాణి మానసికంగా కృంగిపోయారు. భర్త లేకపోవడంతో ఆమె చాలాకాలం పాటు సినిమాలకు దూరమయ్యారు. ఈ మధ్య రెండో పెళ్లి కూడా చేసుకుంటుందని ప్రచారం జరిగింది. కాని వాటిని సుప్రిత, సురేఖా వాణి కొట్టి పారేశారు.

# రీ రిలీజ్‌కి రెడీ అయిన మంచు విష్ణు 'ఢీ'




టాలీవుడ్‌లో మళ్లీ రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. గత శుక్రవారం రీ రిలీజైన 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' చిత్రం థియేటర్‌లో సందడి చేస్తుంది. అయితే తాజాగా మరో టాలీవుడ్ సూపర్ హిట్ చిత్రం రీ రిలీజ్ సిద్ధమవుతుంది. మంచు విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. ఈ సినిమాకు శ్రీనువైట్ల దర్శకత్వం వహించగా.. కొన వెంకట్, గోపి మోహన్ కథను అందించారు. శ్రీహరి, బ్రహ్మానందం, సునీల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయింది. అయితే ఈ సినిమా వచ్చిన 18 ఏండ్ల తర్వాత మార్చి 28న రీ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు మంచు విష్ణు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తన జీవితంలో ఎటువంటి లక్ష్యం లేకుండా సరదాగా గడిపే యువకుడు బబ్లూ (మంచు విష్ణు). అయితే బబ్లూ చేసే అల్లరి పనుల వల్ల అతడి తండ్రి నారాయణ (చంద్రమోహన్) ఎప్పుడు ఇబ్బందులు పడుతుంటాడు. ఇక బబ్లూని మార్చుదాం అనుకున్న నారాయణ అతడిని లోకల్ డాన్ అయిన శంకర్ గౌడ్ (శ్రీహరి) దగ్గర పనిలో పెడతాడు. అయితే శంకర్ గౌడ్‌లో పనిలోకి దిగిన బబ్లూ కొద్దిరోజులకే అతడి చెల్లెలు పూజ (జెనీలియా)తో ప్రేమలో పడతాడు. శంకర్ గౌడ్‌కి తెలియకుండా సినిమాలకు కూడా వెళతారు. అయితే తన చెల్లికి ప్రాణ భయం ఉందని తెలుసుకున్న శంకర్ గౌడ్ పెళ్లి చేసి పూజని విదేశాలకు పంపిద్దాం అనుకుంటాడు. ఇది తెలిసిన బబ్లూ తన ప్రేమను ఎలా కాపాడుకున్నాడు. శంకర్ గౌడ్‌ని బబ్లూ పెళ్లికి ఎలా ఒప్పించాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# ఇది అన్నింటికంటే గొప్పగా అనిపించింది



టాలీవుడ్ హీరోయిన్ అంజలి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ నటి తమిళంలో జీవా సినిమాతోనే సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఇదే మూవీ తెలుగులో డేర్ అనే పేరుతో వచ్చింది. తర్వాత ఈ అమ్మడు 2006 లో ఫొటో మూవీలో అవకాశం దక్కించుకుంది. తర్వాత ప్రేమలేఖ రాశా, షాపింగ్ మాల్ సినిమాల్లో తన ప్రతిభ కనబర్చి నటనతో ప్రేక్షకులందరినీ అబ్బురపరిచింది. ఈ అద్భుతమైన టాలెంట్ చూసిన మురుగదాస్ జర్నీ చిత్రంలో అవకాశం ఇచ్చాడు. ఇందులో మధుమతి పాత్రలో కనిపించి.. డామినేటింగ్ క్యారెక్టర్‌తో అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాలో సీతగా అవకాశం దక్కించుకుని.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అమాయకంగా, చిలిపి అమ్మాయిలా నటించి మెప్పించింది. వీటితో పాటుగా బలుపు సినిమాలో శృతిహాసన్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంది. కత్తరదు తమిళ్, హుంగనాసు ఆయుధం సీవోం.. అంగడి తేరు, మాగిజ్చి, రెట్టైసుజి పయ్యన్స్, తూంగా నగరం, కరుంగలికో, మంకథ, ఎంగేయుమ్, ఎప్పోతుమ్, మహారాజా, అరవాన్, కలకలప్పు, వాటికూచి, సెట్టై, సింగం 2, మసాలా, గీతాంజలి, రాణా విక్రమ, శంకరాభరణం, నిశ్శబ్దం, వకీల్ సాబ్, పావ కద్దైగల్, బైరాగీ వంటి సినిమాల్లో నటించి ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకుంది. ఇకపోతే ఈ నటి తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. ఈమె నటించిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు థియేటర్లలో మళ్లీ విడుదలైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నటి అంజలి తన ఇన్‌స్టాగ్రామ్ వేదికన ఓ పోస్ట్ పెట్టింది. "సీతమ్మ వాకిట్లోసిరిమల్లె చెట్టు సినిమాను మరోసారి జరుపుకున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు. ఈ పునః విడుదల అన్నింటి కంటే గొప్పగా అనిపిం చింది. లవ్ యు అందరికీ" అంటూ అంజలి రాసుకొచ్చింది.

# ముఖ్యమైన వ్యక్తులతో ఉన్నప్పుడు ఇలాగే అనిపిస్తుంది



కన్నడ చిత్రం ద్వారా సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ఈ బ్యూటీ తర్వాత కెరటం, తడయ్యర తాక్క చిత్రాల్లో అవకాశం కొట్టేసి.. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగులోకి అడుగు పెట్టింది. తొలి చిత్రంలోనే ఈ హీరోయిన్ ఉత్తమ నటిగా పేరు సంపాదించుకుంది. అంతేకాకుండా సౌత్ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌లో నాలుగు నాలుగు నామినేషన్లలో నిలిచింది. తర్వాత అగ్ర హీరోల సరసన అవకాశాలు కొట్టేసింది. తన నటనతో తెలుగు ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. అతి తక్కువ సమయంలోనే మంచి పేరు సంపాదించుకుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు, నాగార్జున గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాస్ మహారాజా రవితేజ వంటి సినిమాల్లో అవకాశం దక్కించుకుంది.

# చీరలో వయ్యారాలు వలకబోస్తున్న యాంకరమ్మ



జబర్దస్త్ షోకి యాంకరింగ్ చేసి నేడు సినిమాల్లో కీ రోల్ ప్లే చేసే స్థాయికి ఎదిగిన యాంకర్ అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన యాంకరింగ్‌తో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న ఈ బ్యూటీకి సుకుమార్ డైరెక్షన్‌లో రామ్ చరణ్ హీరోగా నటించిన 'రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా నటించే చాన్స్ లభించింది. ఆ మూవీతో ఈ అమ్మడు గ్రాఫ్ ఒక్కసారిగా చేంజ్ అయింది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా కొన్ని చిత్రాల్లో మెయిన్ లీడ్ కూడా పోషించింది. అలాగే మరోసారి సుకుమార్ దర్శకత్వంలో బన్నీ హీరోగా వచ్చిన 'పుష్ప'మూవీలో సునీల్ భార్య దాక్షాయణిగా నటించి మెప్పించింది. తన నటనతో అందరికీ షాక్‌కు గురిచేసింది. ఇక రీసెంట్‌గా ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'పుష్ప-2'లో కూడా నటించి అలరించింది. అలా ఓ పక్కా సినిమాలతో బిజీ ఉన్నప్పటికీ నిత్యం సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన హాట్ హాట్ ఫొజులతో కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది. అయితే కొన్ని కొన్ని సార్లు తన డ్రెస్సింగ్ సెన్స్ వల్ల ట్రోలింగ్‌కి కూడా గురైయింది. అయినప్పటికీ వారికి గట్టి కౌంటర్ ఇస్తూ నెట్టింట వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ షేర్ చేసింది. అందులో లైట్ వెయిట్ చీర కట్టుకుని స్టైలీష్‌గా ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకుని హాట్ షో చేసింది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు సౌత్ ఇండియన్ క్వీన్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరి మీరు కూడా ఈ భామ పోస్ట్ పై ఓ లుక్ వేసేయండి.

# విశ్వంభర' సెట్‌లో శ్రీలీలకి స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన చిరంజీవి



టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీ విశ్వంభర. అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీ విశ్వంభర. అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా కోసం మెగా అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఇదిలావుంటే శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వంభర సెట్‌లో నటి శ్రీలీల సందడి చేసింది. వుమెన్స్ డే సందర్భంగా విశ్వంభర సెట్స్‌కి వచ్చిన శ్రీలీలను చిరు సత్కరించడంతో పాటు వెండి వర్ణంలో ఉన్న శంఖాన్ని ప్రత్యేక కానుకగా అందించారు. ఇక ఈ విషయాన్ని తెలియాజేస్తూ.. శ్రీలీల సోషల్ మీడియా వేదికగా ఫొటోలు పంచుకుంది. విత్ ఓజీ.. వెండితెరపై మనం ఎంతగానో ఇష్టపడే మన శంకర్‌దాదా ఎంబీబీఎస్. మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ప్రత్యేక బహుమతి. మీ శుభాకాంక్షలకు కృతజ్ఞతలు. రుచికరమైన విందును ఏర్పాటు చేసినందుకు థాంక్స్ అని రాసుకోచ్చింది.

# వాడు నా టెడ్డీ బేర్ అంటూ మెగా డాటర్ కామెంట్స్



మెగా డాటర్ నిహారిక యాంకర్‌గా పరిచయం అయింది. ఆ తర్వాత నటనపై ఆసక్తితో నటిగా మారింది. అంతేకాకుండా హీరోయిన్‌గానూ పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉండగానే ఆమె తండ్రి నాగబాబు, జొన్నలగడ్డ చైతన్యకు ఇచ్చి వివాహం జరిపించారు. 2020 డిసెంబర్‌లో వీరిద్దరు పెళ్లి ఘనంగా జరిగింది. ఆ తర్వాత కొద్ది కాలంగా వీరి కాపురం సాఫీగానే సాగింది. ఏమైందో తెలియదు కానీ నిహారిక, చైతన్య మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకుని విడిపోయారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించడంతో అంతా షాక్ అయ్యారు. వ్యక్తిగత జీవితంలో బాగా డిస్ట్రబ్ అయిన నిహారిక కొన్నాళ్లు సైలెంట్‌గానే ఉన్న ఆమె తిరిగి మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చింది. నిర్మాతగా ఎంట్రీ ఇచ్చి పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌ను స్థాపించి పలు చిత్రాలు తెరకెక్కించింది. ఇక గత ఏడాది నిహారిక నిర్మాతగా వ్యవహరించిన 'కమిటీ కుర్రోళ్లు' బాక్సాఫీసు వద్ద సంచలనం విషయం అందుకోవడంతో పాటు బాక్సాఫీసు వద్ద రాణించింది. ప్రస్తుతం హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటిస్తోంది. ఈ క్రమంలోనే.. నిహారికకు సంబంధించిన ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె తన అత్త కొడుకు సాయిధరమ్ తేజ్‌ను పెళ్లి చేసుకోబోతుందనే ప్రచారం వెలుగులోకి వచ్చింది. ఇక ఈ విషయంపై స్పందించిన ఆమె స్ట్రాంగ్‌గా వార్నింగ్ కూడా ఇచ్చింది. ఇక ఆ తర్వాత మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్‌తో డిన్నర్‌కు వెళ్లిన ఫొటోలు బయటకు రావడంతో ఇక వీరిద్దరూ కూడా పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వచ్చాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిహారిక కీలక వ్యాఖ్యలు చేసింది.కుర్రాళ్లందరిలో క్రేజీ ఎవరు అని యాంకర్ ప్రశ్నించగా.. బన్నీ అని చెబుతుంది నిహారిక. ఆయన హైపర్ యాక్టివ్ అని, ఎనర్జీ వేరే లెవల్ అని తెలిపింది. ఇక ఎవరినీ బుట్టలో పడేయడం ఈజీ అని యాంకర్ అడగ్గా.. వైష్ణవ్ తేజ్ ఏం చెప్పినా నమ్మేస్తాడు, నాకు వాడు టెడ్డీ బేర్ లాంటోడు" చెప్పుకొచ్చింది. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు తన రిలేషన్ క్లారిటీ ఇచ్చేసిందని పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# మెగా ఫోన్ పడుతున్న వివాదాస్పద నటి



తెలుగులో సినిమాలను డైరెక్ట్ చేసిన మహిళలను చాలా మందే ఉన్నారు. అయితే ఇటు కథానాయికగా నటిస్తూ అటు సినిమాలను డైరెక్ట్ చేసిన వారు చాలా అరుదు. ఆ కోవలోకి భానుమతి సావిత్రి విజయనిర్మల వంటి వారు వస్తారు. తాను నటించకపోయినా... డైరెక్షన్ చేసిన కథానాయికలో జీవిత ఒకరు. ఇప్పుడు పలు తెలుగు చిత్రాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించిన వివాదాస్పద నటి రాధికా ఆప్టే సైతం మెగాఫోన్ చేతిలోకి తీసుకోబోతోంది. తెలుగులో బాలకృష్ణ సరసన 'లెజెండ్, లయన్' వంటి సినిమాలలో నటించింది రాధికా ఆప్టే. అంతేకాదు... పెద్ద చిన్న అనే తేడా లేకుండా మరికొన్ని సినిమాల్లో చేసింది. చిత్రం ఏమంటే... ఆమె నటించిన కొన్ని చిత్రాలలో బోల్డ్ క్యారెక్టర్స్ చేసి ఔరా అనిపించుకుంది. అలానే వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కొంతకాలం పాటు సోషల్ మీడియాలోనూ హల్చల్ చేసింది. ప్రస్తుతం కీర్తి సురేశ్ తో కలిసి రాధికా ఆప్టే పీరియాడికల్ థ్రిల్లర్ 'అక్క'లో చేసింది. ఇది త్వరలోనే నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. ఇదిలా ఉంటే... తాజాగా రాధికా ఆప్టే హిందీ, మరాఠీ భాషలో ఓ సినిమాను డైరెక్ట్ చేయబోతోంది. 'కోట్యా' అనే పేరుతో రూపుదిద్దుకోబోతున్న ఈ సినిమా యాక్షన్ ఫాంటసీ అట. బలవంతంగా చేసిన మెడికల్ ఎక్స్ పర్మెంట్స్ వల్ల చెరకు కోత కార్మికురాలికి అనుకోకుండా సూపర్ పవర్స్ వస్తాయి. వాటి ద్వారా ఆమె తన కుటుంబాన్ని అప్పుల బారి నుండి ఎలా కాపాడిందనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కబోతోంది. అతి త్వరలోనే ఈ సినిమాను పట్టాలెక్కిస్తామని చిత్ర నిర్మాత విక్రమాదిత్య మోత్వానే చెబుతున్నారు. మరి నటిగా భిన్నమైన పాత్రలు చేసి మెప్పించిన రాధికా ఆప్టే దర్శకురాలిగా ఎలా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741